www.vishalabharati.com
epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్
30.07.2024
సంపుటి:2 సంచిక:286

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక



## బీజేపి పద్మవ్యూహాన్ని ఛేదిస్తాం

- రాజకీయ, వ్యాపార గుత్తాధిపత్యం లక్ష్యంగా బడ్జెట్
- అగ్నివీర్‌లను కేంద్రం మోసం చేస్తోంది
- కేంద్రం విధానాలు చూసి రైతులు భయపడుతున్నారు.
- ఎంఎస్‌పీ ఇస్తామని చట్టం చేయాలి
- లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

**విశాలభారతి , నేషనల్ బ్యూరో:**

దేశంలో భయానక వాతావరణం నెలకొందని, బీజేపి చక్రవ్యూహాన్ని ప్రతిపక్ష ఇండియా కూటమి విచ్ఛిన్నం చేస్తుందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. రాజకీయ, వ్యాపార గుత్తాధిపత్యం లక్ష్యంగా బడ్జెట్ను రూపొందించారని ఆరోపించారు. దేశంలో బీజేపీ 'చక్రవ్యూహం' ద్వారా భయం వ్యాపిస్తోందని, అందులో రైతులు, కార్మికులతో సహా ఆ పార్టీ ఎంపీలు చిక్కుకున్నారని వ్యాఖ్యానించారు. 202425 కేంద్ర బడ్జెట్ పై సోమవారం లోక్‌సభలో జరిగిన చర్చలో పాల్గొన్న రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. వేలాది ఏళ్ల క్రితం హరియాణాలోని కురుక్షేత్రలో అభిమన్యుడిని చక్రవ్యూహంలో చిక్కుకునేలా చేసి ఆరుగురు ప్రాణాలు తీశారని రాహుల్ గాంధీ గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం చక్రవ్యూహాన్ని నిర్మిస్తే కుల గణనను చేపట్టడం ద్వారా దాన్ని విపక్ష కూటమి విచ్ఛిన్నం చేస్తుందని చెప్పారు.

భారతదేశాన్ని బంధించిన 'చక్రవ్యూహం' మూడు శక్తులను కలిగి ఉందని రాహుల్ చెప్పారు. అవి గుత్తాధిపత్య పెట్టుబడి, ఆర్థిక శక్తి కేంద్రీకరణ, CBI, ED, IT వంటి సంస్థలని పేర్కొన్నారు. ఈ మూడు కలిసి 'చక్రవ్యూహం'లో ఉన్నాయని అవి దేశాన్ని నాశనం చేశాయని ఆరోపించారు. అగ్నివీర్‌లను సైతం కేంద్రం మోసం చేస్తోందని విమర్శించారు. వారి పించను కోసం బడ్జెట్ లో రూపాయి కూడా కేటాయించలేదని దుయ్యబట్టారు.

"గతంలో నా మాటలతో కొందరు భయపడ్డారు. బీజేపీలో ఒక్క వ్యక్తే ప్రధాని కావాలని అనుకుంటారు. బీజేపీలో ఎవరైనా ప్రధాని కావాలని కలలు కంటే మరుక్షణం నుంచి వారు భయపడాల్సిందే. బీజేపీని చూసి దేశంలో అన్ని వర్గం భయపడుతున్నాయి. దేశంలో యువత, రైతులు, కార్మికులు అందరూ భయపడుతున్నారు. పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని రైతులు ఆందోళన చేశారు. రైతులకు ఎంఎస్‌పీ ఇస్తామని చట్టం చేయాలి. రైతులకు ఇప్పటివరకు స్పష్టమైన హామీ లభించలేదు. కేంద్రం విధానాలు చూసి రైతులు భయపడుతున్నారు. రైతు సంఘాల నేతలతో మాట్లాడేందుకు కేంద్రం సిద్ధంగా లేదు. కరోనా సమయంలో మధ్యతరగతి ప్రజలంతా ప్రధాని చెప్పినట్లు చేశారు. ఈ బడ్జెట్‌లో మధ్యతరగతి వారిపై అదనపు భారం వేశారు. వారికి ఎలాంటి లబ్ధి కలిగించలేదు. మా హయాంలో నిబంధనలు సడలించి రైతులకు రుణమాఫీ చేశాం." అని రాహుల్ చెప్పారు.

## పవర్ ఫైట్

**అసెంబ్లీలో 'విద్యుత్' యుద్ధం**

- జగదీశ్ రెడ్డి వర్సెస్ రేవంత్ రెడ్డి
- రోజంతా హాట్ హాట్ గా డిబేట్
- సవాళ్లు.. ప్రతి సవాళ్లతో అట్టుడికిన సభ
- విచారణ ఎందుకు అడిగారు?
- ఎందుకు వద్దంటున్నారు? సీఎం ప్రశ్నలు



> విద్యుత్ కుంభకోణాలపై విచారణ చేస్తున్న కమిషన్‌కు సాయంత్రానికి కొత్త ఛైర్మన్ నియమిస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. విద్యుత్‌పై సభలో జరిగిన చర్చ సందర్భంగా ఈ విషయాన్ని ప్రకటించారు. అసెంబ్లీ సమావేశాల బిజీ కారణంగా ఇన్ని రోజులు ఆలస్యమైందని సభకు వివరించారు. విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కతో సమావేశమై పేరుపై నిర్ణయం తీసుకుంటామని చెప్పుకొచ్చారు.

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

బీఆర్ఎస్ చెప్పినట్టుగానే సాయంత్రానికి విద్యుత్ కమిషనకు కొత్త ఛైర్మన్‌ను నియమిస్తామని సభలో వివరించారు రేవంత్ రెడ్డి. అసెంబ్లీ సమావేశాలు వల్ల కాస్త ఆలస్యమైందని గుర్తు చేశారు. ఇప్పుడే దీనిపై విద్యుత్ శాఖ మంత్రితో కూర్చొని చర్చించి ఛైర్మన్ పేరు ప్రకటిస్తామన్నారు. ఈ కమిషన్ విషయంలో కోర్టు తీర్పును కూడా బీఆర్ఎస్ సభ్యులు వక్రీకరించి సభను తప్పుదారి పట్టిస్తున్నారని అన్నారు. ఇలా మాట్లాడితే కచ్చితంగా ఇలా మాట్లాడేవాళ్లను కూడా ప్రాసిక్యూషన్ చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కమిషన్ ఛైర్మన్‌ను మార్చాలని మాత్రమే సుప్రీంకోర్టు తీర్పులో పేర్కొందని వివరించారు. విచారణపై ఎటువంటి కామెంట్స్ చేయలేదని ఆపాలనే తీర్పు ఇవ్వలేదన్నారు.

బీఆర్ఎస్ నేతల కోరిక మేరకే విచారణ కమిషన్ ఏర్పాటు చేశామని గుర్తు చేశారు రేవంత్. ఇప్పుడు దొరికిపోయామని అర్థమైంది కాబట్టే కమిషన్ పై ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. కావాలన్నది వాళ్లే సెగ తగలగానే వద్దంటూ కోర్టులకు వెళ్తున్నది వాళ్లేనన్నారు. తిన్నింటి వాసాలులేక్కబెట్టే బుద్ధులు తమకు లేవన్నారు రేవంత్ రెడ్డి. విద్యుత్ కుంభకోణంపై సభలో చేస్తున్న వాదన ఏంటో కమిషన్ ముందు చెప్పాలని సూచించారు. ఛత్తీస్‌గఢ్, యాదాద్రి, భద్రాద్రి ఒప్పందాలపై బీఆర్ఎస్ సభ్యులే విచారణకు డిమాండ్ చేశారని తెలియజేశారు. బీఆర్ఎస్ సభ్యుల కోరిక మేరకే విచారణ కమిషన్

..మిగతా 2 లో



## శ్రీశైలం మూడు గేట్లు ఓపెన్

- ప్రాజెక్టుకు 4 లక్షల క్యూసెక్కుల వరద
- 78 వేల క్యూసెక్కులు దిగువకు..

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

శ్రీశైలం రిజర్వాయర్ గేట్లను అధికారులు ఎత్తారు. గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. క్రిష్ణా నదిపై ఎగువన ఉన్న జూరాల ప్రాజెక్టు, సుంకేసుల డ్యాం నుంచి అధికంగా వరద పోటెత్తుతుండడంతో శ్రీశైలం జలాశయంలో నీటిమట్టం పెరుగుతోంది. దీంతో జలవనరుల అధికారులు శ్రీశైలం రిజర్వాయర్ గేట్లను సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు తెరిచారు. శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 878.40 అడుగులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 179.89 టీఎంసీల నిల్వ ఉంది.

ప్రస్తుతం శ్రీశైలానికి 4,69,536 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వరద వచ్చి చేరుతోంది. జూరాల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు 3,29,058 క్యూసెక్కుల వరద వస్తోంది. సుంకేసుల నుంచి శ్రీశైలానికి 1,40,478 క్యూసెక్కుల వరద వస్తున్నట్లుగా అధికారులు తెలిపారు. దీంతో శ్రీశైలం రిజర్వాయర్ డ్యాం గేట్ల నుంచి 78,056 క్యూసెక్కుల వరదను దిగువకు విడుదల చేస్తున్నారు. మరోవైపు, ఏపీకి చెందిన కుడి గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 23,141 క్యూసెక్కులను, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ఇంకా శ్రీశైలం వెనుక జలాల నుంచి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 18 వేల క్యూసెక్కులను, కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా 1600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

## పాతబస్తీ ఏమైనా ఓవైసీ జాగీరా?

- పాకిస్తాన్ లో ఉందని భావిస్తున్నావా?
- లేక రజాకార్ల పాలన సాగుతుందనుకున్నావా?
- రాష్ట్ర ప్రభుత్వం మౌనం చేతకానితనానికి నిదర్శనం
- కేంద్ర మంత్రి బండి సంజయ్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :**



రాత్రి 10 దాటితే ఓల్డ్ సిటీలోకి పోలీసులు రావద్దని అక్బరుద్దీన్ ఓవైసీ అంటున్నాడని, పాతబస్తీ ఏమైనా ఓవైసీ జాగీరా? లేక పాతబస్తీ ఏమైనా పాకిస్తాన్ లో ఉందని ఆయన భావిస్తున్నాడా? లేక ఇంకా నిజాం రజాకార్ల పాలనే కొనసాగుతుందని అనుకుంటున్నాడా? అంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అసెంబ్లీలో అక్బరుద్దీన్ చేసిన వ్యాఖ్యలు ఆయన దురహంకారానికి నిదర్శనమని సోమవారం ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. ఎవరో ఒక పోలీస్ తప్పు చేస్తేమొత్తం పోలీస్ వ్యవస్థను, పోలీసుల ఆత్మ ధైర్యాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం

..మిగతా 2 లో



## సింగరేణిలో 12 వేల కోట్ల అవినీతి

- సింగరేణి అవకతవకలను బయటపెట్టాలి
- విద్యుత్, సింగరేణిని కలిపి విచారణ చేయాలి
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** విద్యుత్ అంశంపై శ్వేతపత్రం విడుదల చేయడం బాగానే ఉందని, కానీ సింగరేణిలో జరిగిన అవకతవకలను కూడా బయటపెట్టాలని సీపీఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. విద్యుత్, సింగరేణిని కలిపి విచారణ చేపట్టాలని ఈ రెండింటిని

..మిగతా 2 లో



## నేడే రుణమాఫీ

- ఈ సారైనా అర్హులకు న్యాయం జరిగేనా?
- ఆగస్ట్ 15 లోగా రుణమాఫీ ప్రక్రియ పూర్తి
- ఇప్పటికే ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో రెండో విడత రైతు రుణమాఫీకి రంగం సిద్ధమైంది. మంగళవారం రెండో విడత రుణమాఫీ నిధులు రైతుల బ్యాంక్ అకౌంట్లలో జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అసెంబ్లీ ప్రాంగణం నుంచి సీఎం రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు. ఆగస్ట్ 15లోగా మొత్తం రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది.తెలంగాణలో ఈనెల 19న తొలి విడత రైతు రుణమాఫీ ప్రారంభమైన

..మిగతా 2 లో



## గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ మహారాష్ట్రకు బదిలీ

**- మర్యాదపూర్వకంగా కలిసిన సిఎం రేవంత్‌రెడ్డి**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** రాజ్‌భవన్‌లో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను సీఎం రేవంత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం ఉదయం రాజ్‌భవన్‌కు వెళ్లిన ఆయన ముందుగా గవర్నర్ను శాలువాతో సన్మానించారు. కాసేపు ఆయనతో ముచ్చటించారు. ఝార్ఖండ్ గవర్నర్‌గా పని చేస్తున్న సీపీ రాధాకృష్ణన్ ఇప్పటివరకు తెలంగాణ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన్ను తాజాగా కేంద్ర ప్రభుత్వం మహారాష్ట్రకు బదిలీ చేసింది.కేంద్ర ప్రభుత్వం తాజాగా 10 రాష్ట్రాలకు గవర్నర్లను నియమించింది. అందులో భాగంగా రాధాకృష్ణన్‌ను స్థానంలో జిష్ణు దేవ్ వర్మను తెలంగాణ గవర్నర్గా నియమిస్తూ ఉత్తర్వులు వెలువరించింది. త్రిపురకు చెందిన జిష్ణుదేవ్ వర్మ(66) రాజ కుటుంబానికి చెందిన వ్యక్తి. 1957 ఆగస్టు 15న జన్మించిన ఆయన 20182023 మధ్య త్రిపుర ఉపముఖ్యమంత్రిగా పనిచేశారు.

## రేవంత్ సభను తప్పుదోవపట్టిస్తున్నారు

- సర్కారు ఆత్మరక్షణలో పడ్డప్పుడల్లా విషప్రచారం
- మేడిగడ్డ విషయంలో.. మోటర్లకు మీటర్ల విషయంలో..
- తానే తెలంగాణ ఛాంపియన్ లా రేవంత్ బిల్డప్
- ఉద్యమకారుల మీదకు రైఫిల్ తీసుకెళ్లింది ఆయన కాదా
- మాజీ మంత్రి హరీశ్ రావు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో;**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సభను తప్పుదోవ పట్టిస్తున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలకపక్షం ఆత్మరక్షణలో పడ్డప్పుడల్లా సీఎం రేవంత్ తప్పుడు, సత్య దూరమైన అంశాలను లేవనెత్తుతూ సభను పక్కదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. ప్రతి సమావేశంలో ఇదే జరుగుతోందన్నారు. సభా నాయకుడు ఆదర్శంగా ఉండాల్సింది పోయి సభలో అబద్ధాలు



..మిగతా 2 లో



# మంత్రి కోమటిరెడ్డి Vs జగదీశ్ రెడ్డి

- అసెంబ్లీ సాక్షిగా సవాళ్లు ప్రతిసవాళ్లు
- జగదీశ్వర్‌రెడ్డి హత్య కేసులో నిందితుడు
- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి
- నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తా
- రాజకీయాల్లోకి రాను జగదీశ్వర్‌రెడ్డి
- నిరూపించకపోతే కోమటిరెడ్డి, సీఎం రాజీనామాలు చేయాలని డిమాండ్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

అసెంబ్లీలో విద్యుత్ అంశంపై వాడివేడి చర్చ జరిగింది. ఈ సందర్భంగా నేతల మధ్య మాటల తూటాలు పేలాయి. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ మంత్రి జగదీశ్వర్రెడ్డిలు నువ్వానేనా అన్నట్లుగా ఆరోపణలు ప్రత్యారోపణలు చేసుకున్నారు. జగదీశ్వర్‌రెడ్డి గతంలో హత్య కేసులో నిందితుడంటూ కోమటి రెడ్డి ఆరోపించగా, మంత్రి చేసిన ఆరోపణల్లో ఏ ఒక్కటి నిరూపించినా సభలో ముక్కు నేలకు రాసి రాజీనామా చేసి వెళ్లిపోతానంటూ జగదీశ్వర్రెడ్డి సవాల్ విసిరారు. జగదీశ్వర్‌రెడ్డి గతంలో హత్య కేసులో నిందితుడంటూ మంత్రి కోమటిరెడ్డి ఆరోపించారు. మదన్‌మోహన్‌రెడ్డి హత్య కేసులో ఆయన ఏ2గా ఉన్నారని, భిక్షం అనే వ్యక్తి హత్య కేసులో జగదీశ్వర్‌రెడ్డి, ఆయన తండ్రి ఏ6, ఏ7గా ఉన్నారని ఆరోపించారు. రామ్‌రెడ్డి హత్య కేసులో ఏ3 అన తీవ్ర ఆరోపణలు చేశారు. జగదీశ్వర్‌రెడ్డిని ఏడాది పాటు జిల్లా నుంచి బహిష్కరించారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పెట్రోల్‌బంక్‌లో జరిగిన దొంగతనం కేసులో కూడా ఆయన నిందితుడని పేర్కొన్నారు. కోమటిరెడ్డి ఆరోపణలు తిప్పికొట్టిన జగదీశ్ రెడ్డి, తనపై ఒకటి కాదు మూడు హత్య కేసులు పెట్టారని, కాంగ్రెస్ పెట్టిన మూడు కేసుల్లో కోర్టులు తనను నిర్దోషిగా తేల్చిందని తెలిపారు. మంత్రి మాట్లాడిన ప్రతి అక్షరం రికార్డుల నుంచి తొలగించాలని సభాపతిని విజ్ఞప్తి చేశారు. కోమటిరెడ్డి చేసిన ఆరోపణల్లో ఏ ఒక్కటి నిరూపించినా సభలో ముక్కు నేలకు రాసి రాజీనామా చేసి వెళ్లిపోతానని సవాల్ విసిరారు. రాజీనామా చేసిన తర్వాత మళ్లీ రాజకీయాల్లోకి రానని పేర్కొన్నారు.
తనపై ఆరోపణలు నిరూపించకపోతే కోమటిరెడ్డి, సీఎం ఇద్దరు ముక్కు నేలకు రాయాలని, రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జగదీశ్వర్‌రెడ్డి సవాల్ను తాను స్వీకరిస్తున్నట్లు మంత్రి కోమటిరెడ్డి ప్రకటించారు. జగదీశ్వర్‌రెడ్డిపై చేసిన ఆరోపణలు నిరూపిస్తానన్నారు. ఒకవేళ ఆరోపణలు నిరూపించకపోతే మంత్రి, ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేస్తానని కోమటిరెడ్డి స్పష్టం చేశారు

# సింగరేణిలో 12 వేల కోట్ల అవినీతి

మొదటిపేజీ తరువాయి

వేర్వేరుగా చూడవద్దని కోరారు.
సింగరేణిలో దాదాపు రూ.10 నుంచి 12 వేల కోట్ల అవినీతి జరిగిందని కూనంనేని ఆరోపించారు. గతంలో కూడా తాను ఇదే విషయం చెప్పినట్లు, విచారణ కమిటీ వేయాలని అడిగినట్లు గుర్తుచేశారు. ఇదే అంశంపై మళ్లీ సభలో తాజాగా డిమాండ్ చేశారు. శాసనసభలో విద్యుత్ రంగంపై జరుగుతున్న చర్చలో సీపీఐ నుంచి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని పాల్గొన్నారు.
కూనంనేని రాష్ట్రంలో సింగరేణికి రూ. 21వేల కోట్లు ప్రభుత్వం బకాయి ఉందని కూనంనేని తెలిపారు. సింగరేణిలో శ్రమ దోపిడి జరుగుతుందన్న కూనంనేని, జీతాలు పెంచమని అడిగినందుకే గత ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా కార్మికులను సస్పెండ్ చేయడంతో పాటు బదిలీలు చేసిందన్నారు. ఇప్పటికైనా వారందరికి న్యాయం చేయాలన్నారు. సింగరేణిలో జరిగిన అవకతవకలను బయటపెట్టాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.
సింగరేణి కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, ఆ సంస్థ కార్మికులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని వివరించారు. సింగరేణి కార్మికులకు కనీసం ఉండటానికి ఇళ్లు లేవని, ప్రభుత్వం మానవత్వంతో కార్మికుల గురించి కూడా ఆలోచన చేయాలన్నారు. ఒక సమగ్రమైన ఆలోచన విధానంతో ప్రభుత్వం ముందుకు వెళ్లాలని కోరారు.

# రేవంత్ సభను తప్పుదోవపట్టిస్తున్నారు

మొదటిపేజీ తరువాయి

మాట్లాడుతున్నారని విమర్శించారు.
'గత సమావేశాల్లో మేడిగడ్డ దగ్గర కాళ్లేశ్వరం ప్రాజెక్టు సాధ్యం కాదని రిటైర్డ్ ఇంజినీర్లు నివేదిక ఇచ్చినా కేసీఆర్ పట్టించుకోలేదని అబద్ధమాడారు. రిటైర్డ్ ఇంజినీర్ల వాదన వేరేలాగా ఉంటే సీఎం మరోలా చెప్పి సభను తప్పు దోవ పట్టించారు. మేడిగడ్డ నుంచి మిడ్ మానేరుకు నేరుగా పంపింగ్ చేయడం సాధ్యం కాదని చెప్పారు. నిన్నటి సమావేశంలో కూడా విద్యుత్ మీటర్లపై తప్పుడు పత్రంతో సభను తప్పుదోవ పట్టించారు. తనకు కావాల్సిన వాక్యం చదివి మిగతా పదాలు వదిలేశారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి ఇలా వ్యవహరించొచ్చా? సీఎంపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసులు ఇస్తాము. మేము ఒప్పందం చేసుకుంటే మీటర్లు ఎక్కడైనా పెట్టామా?.. నేను వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టేందుకు కేసీఆర్ ఒప్పుకోలేదు అంటే ఆ సందర్భంలో ఉదయ్ స్కీం ఒప్పందం చదివి వ్యవసాయ మీటర్లకు ఒప్పుకున్నట్టు భ్రమింపజేశారని' రేవంత్ పై హరీష్ రావు మండిపడ్డారు

**పదవులు వదులుకున్నాం**

ఆంధ్రకు నీళ్లు ఇచ్చేందుకు పులిచింతల ప్రాజెక్టు కట్టించారు. 5 జులై 2005 నాడు తెలంగాణ ప్రయోజనాల కోసం మంత్రి పదవులు వదులుకున్నాం. 17 జులైన రాజీనామాలు ఆమోదించారు. 19.12.2005 నాడు పోతిరెడ్డిపాడు జీవో ఇచ్చారు. ప్రతి సెషన్ లో సీఎం ఇదే విధంగా వ్యవహరిస్తున్నారు. పదవుల కోసం పెదవులు ఎవరు మూసుకున్నారో ప్రజలకు తెలుసు. పోతిరెడ్డి పాడు పై వైఎస్ హాయాంలో మేము పదవుల కోసం పెదవులు మూసుకున్నాం అని రేవంత్ మా పై ఆరోపణలు చేశారు. పోతిరెడ్డి పాడు పై జీఓ రాకముందే మేము వై ఎస్ కేబినెట్ నుంచి వైదొలిగాం. మేం రాజీనామా చేయడానికి పోతిరెడ్డి పాడు సహా అనేక అంశాలు కారణమన్నారు. పదవుల కోసం పెదవులు మూసుకున్నది రేవంత్ రెడ్డి అని హరీష్ రావు ఎద్దేవా చేశారు.

**అంతా నవ్వుతున్నారు**

తానేదో తెలంగాణ ఛాంపియన్ అయినట్టు రేవంత్ రెడ్డి మాట్లాడుతుంటే అందరూ నవ్వుకుంటున్నారని హరీశ్ రావు అన్నారు. తెలంగాణ ప్రకటన వెనక్కి పోతే మేము రాజీనామా చేశామన్నారు. రేవంత్ రెడ్డి కనీసం డూప్లికేట్ రాజీనామా కూడా చేయలేదంటూ విమర్శించారు. రేవంత్ లాంటి వాళ్ళు రాజీనామా చేయలేదనే ఆనాడు బలిదానాలు జారిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాటి అమరుల లేఖలు చూస్తే బలిదానాలకు కారణం ఎవరో తెలుస్తుందన్నారు. కేసీఆర్ లాగా రాజీనామా లు చేసిన చరిత్ర తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడైనా ఉందా ?. కేసీఆర్ దీక్ష తోనే తెలంగాణ ప్రకటన వచ్చిందన్నారు. 14 యేండ్ల తెలంగాణ ఉద్యమంలో రేవంత్ తెలంగాణ కోసం పని చేయలేదు. కేసీఆర్ తెలంగాణ సాధించకపోతే ఈ రేవంత్ చంద్రబాబు తోనే ఉండేవారని ఎద్దేవా చేశారు. రేవంత్ తెలంగాణ ఉద్యమ కారుల పై దాడికి రైఫిల్ తో బయలు దేరారు. అలాంటి రేవంత్ తెలంగాణ ఛాంపియన్ ను తానే అని చెప్పుకోవడం దయ్యాలు వేదాలు వల్లించడం లాంటిదే నని హరీష్ అన్నారు.

**ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేస్తమన్నారు**

ఎల్ఆర్ఎస్ పై కాంగ్రెస్ నేతలు ఉచితంగా చేస్తామని హైకోర్టులో అఫిడవిట్ వేశారు. మంత్రివర్గంలో మాత్రం క్రమబద్ధీకరణకు డబ్బులు వసూలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. కోర్టులో కేసు ఉపసంహరించుకుంటామని అంటున్నారు. నేను ఉద్యమకారుడిని అని చెప్పుకునే యత్నం సీఎం రేవంత్ చేస్తున్నారు. ఆనాడు టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్న రేవంత్ రాజీనామా చేయలేదు. సోనియాని బలి దేవత అనలేదా? ఉద్యమకారులపై తుపాకీ పెట్టలేదా? అప్పుడు నిన్ను రైఫైల్ రెడ్డి అనలేదా? ఒక్కరోజు తెలంగాణ కోసం మాట్లాడలేదు. బిల్లుకు కేంద్రం ఆమోదం తెలిపిన తర్వాత రేవంత్ మాట్లాడారు. అసెంబ్లీ లో గొంతు పెంచుకుంటే అబద్ధాలు నిజాలు అవుతాయా? 18 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో కాంగ్రెస్ కు ఒక్క సీటు రాలేదు. కాంగ్రెస్ పని అయిపోయిందా? వరుసగా మూడోసారి కాంగ్రెస్ ఓడింది. రెండు సార్లు మా చేతిలో ఓడిపోయారు. మీ పని అయిపోయిందా? 28 పార్టీల పొత్తుతో 99 సీట్లు మీకు వచ్చాయి. 1984 తర్వాత కాంగ్రెస్.. సొంతంగా అధికారంలోకి రాలేదు" అని చిట్ చాట్ లో హరీశ్ రావు అన్నారు.

**సోనియాను బలిదేవత అనలేదా ?**

ఎల్ఆర్ఎస్‌పై ఉచితంగా చేస్తామని కాంగ్రెస్ నేతలు హైకోర్టులో అఫిడవిట్ సమర్పించారు. క్యాబినెట్ లో మాత్రం క్రమబద్ధీకరణకు డబ్బులు వసూలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. కోర్టులో వేసిన కేసును ఉపసంహరించుకుంటామని చెబుతున్నారు. నేను ఉద్యమకారుడినని చెప్పుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు. అప్పట్లో టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్న రేవంత్ రాజీనామా చేయలేదు.

# పవర్ ఫైట్

మొదటిపేజీ తరువాయి

వేశామన్నారు. కమిషన్ దగ్గరకు వచ్చి వివరాలు ఇవ్వాలని కోరితే కమిషన్‌పైనే ఆరోపణలు చేశారన్నారు. తీరా విచారణకు హాజరై వివరాలు ఇస్తారేమో అని చూస్తే కమిషన్‌ను రద్దు చేయాలని కోర్టులకు వెళ్లారని ఎద్దేవా చేశారు. హైకోర్టులో వాళ్ల పిటిషన్ కొట్టివేత గురైందని... తర్వాత సుప్రీంకోర్టులో వేశారని గుర్తు చేశారు. అక్కడ విచారణ కొనసాగించాల్సిందేనని సుప్రీంకోర్టు చెప్పిందని... కానీ కొత్త కమిషన్ చైర్మన్‌ను నియమించాలని సూచించిందన్నారు. దీనిపై తమను అడిగితే చైర్మన్‌ను మార్చడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పినట్టు పేర్కొన్నారు. ఇండియా బుల్స్ నుంచి రూ.1000 కోట్లు బీఆర్ఎస్ నేతలు దండుకున్నారన్నారు రేవంత్ రెడ్డి. పదేళ్లు బీఆర్ఎస్ చేసిన నిర్వాకంతో భద్రాద్రి పవర్ ప్లాంట్ నీళ్లలో నేటికీ మునిగిపోతోందని వాపోయారు. 2021లో పూర్తి చేస్తామని బీహెచ్ఈఎల్‌తో ఒప్పందం చేసుకుంటే ఇప్పటి వరకు పూర్తి కాలేదని వివరించారు. ఇంకా ఎన్ని రోజులకు పూర్తి అవుతుందో కూడా తెలియదని అన్నారు. పవర్ ప్లాంట్స్‌కు సంబంధించి ఎలక్ట్రో మెకానికల్ వర్క్, సివిల్ వర్క్ కాంట్రాక్టు విషయంలో బీఆర్ఎస్ తెలివి ప్రదర్శించిదని వివరించారు రేవంత్ రెడ్డి. గంపగుత్తగా బీహెచ్ఎల్ కాంట్రాక్టు అప్పగించారని పేర్కొన్నారు. బీహెచ్ఈఎల్ నుంచి సివిల్ వర్క్స్ మొత్తం వీళ్ల బినామీలు, బంధువులకు ఇచ్చారని ఆరోపించారు. ఈ పనుల్లో వేలకోట్ల ఫ్రాడ్ జరిగిందని... విచారిస్తే అంతా బయటకు వస్తుందని పేర్కొన్నారు. అక్రమాలు బయటపడతాయనే భయంతోనే ప్రజలను తప్పుదారి పట్టించేందుకు బీఆర్ఎస్ తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు.
తెలంగాణ అసెంబ్లీలో పవర్‌ఫుల్‌ఫైట్ హోరాహోరీగా సాగింది. సవాళ్లు ప్రతిసవాళ్లతో సభ హీటెక్కింది. జగదీష్‌రెడ్డి చేసిన కామెంట్స్‌పై రేవంత్ రెడ్డి ఘాటుగా రియాక్ట్ అయ్యారు. సభ ప్రారంభమైనప్పటి నుంచి ఇరు పక్షాలు చాలా హాట్ హాట్‌గా కనిపించారు. దేనిపై చర్చ జరగాలే ఇప్పటి వరకు తమకు బుక్ ఇవ్వలేదని దేనిపై మాట్లాడాలో అర్థం కాలేదన్నారు జగదీష్ రెడ్డి. పదిరోజుల ముందు సభలలో పెడితే వచ్చి నష్టమేంటని ప్రశ్నించారు. ఒకే రోజు 19పద్దులపై చర్చ పెట్టడం సరి కాదన్నారు. మీటర్ల విషయంలో కూడా సభను సీఎం రేవంత్ రెడ్డి తప్పుదారి పట్టిస్తున్నారని అన్నారు. స్మార్ట్ మీటర్లతో డిస్కంలు చేరాయని.. మీటర్ల విషయంలో ఎలాంటి ఒప్పందం చేసుకోలేదని సభకు వివరించారు. తెలంగామలో బీఆర్ఎస్ ముందు చూపు కారణంగానే 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వగలుగుతున్నామని అన్నారు.
దీనిపై మాట్లాడిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విద్యుత్ రంగాన్ని గత ప్రభుత్వం అప్పుల్లోకి నెట్టిందని ఆరోపించారు. దాని నుంచి బయటకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. సీఎంపై మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి విమర్శలు సరికాదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన తప్పులను ప్రజల ముందు పెట్టి సరిచేయాల్సిన అవసరం ఉందన్నారు. విభజన టైంలో తెలంగాణకు అదనపు విద్యుత్ అప్పటి యూపీఏ ప్రభుత్వం కేటాయించిందన్నారు. రాష్ట్ర అవసరాల మేర ఈ విద్యుత్ కేటాయింపులు జరిగాయని పేర్కొన్నారు.



ఇలాంటి ముఖ్యమైన అంశంపై కేసీఆర్ మాట్లాడితే బాగుండేదని కానీ ఆయన సభకు రాకుండా వేరే వాళ్లతో మాట్లాడిస్తున్నారని రాజగోపాల్ ఎద్దేవా చేశారు. ఇది ఆయన స్థాయి సబ్జెక్ట్ కాదని అంటున్నారని అలాంటి వ్యక్తికి ప్రతిపక్ష హోదా ఎందుకని ప్రశ్నించారు.
అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఇండియన్ బుల్స్ పేరుతో ఓ కంపెనీకి మొత్తాన్ని ఇచ్చేసి కోట్ల రూపాయలు దోచేశారని ఆరోపించారు. ఈ క్రమంలో చేసిన కామెంట్స్ వివాదానికి కారణమయ్యాయి. తామేదో సత్యహరిశ్చంద్రులమనే కలరింగ్ ఇస్తున్నారని ఆరోపించారు. దీనిపై మాట్లాడిన జగదీష్ రెడ్డి... జైళ్ల ప్రస్తావన తీసుకొచ్చారు. ఆయనకు చంచల్‌గూడ జైలు బాగా గుర్తుకు వస్తుందని అని కామెంట్ చేశారు. తాను కూడా జైలుకు వెళ్లామని అయితే ఉద్యమం చేసి జైలుకు వెళ్లామన్నారు.
జగదీష్‌రెడ్డి కామెంట్స్‌పై మళ్లీ రేవంత్ రెడ్డి రియాక్ట్ అయ్యారు. రైస్‌మిల్లులో బియ్యం చోరీ చేసిన కేసు ఎవరిపై ఉందో ఎవర్ని పట్టుకొని చితక్కొట్టారో తెలుసని అన్నారు. పూర్తి వివరాలు మంత్రి వెంకట్ రెడ్డిని అడిగితే తెలుస్తుందని అన్నారు. వెంటనే లేచి మాట్లాడిన వెంకట్ రెడ్డి.. పాత కేసులన్నీ ప్రస్తావించారు. దీంతో సభ మరోసారి హీటెక్కింది. దీనిపై స్పందించిన జగదీష్‌రెడ్డి... తనపై కేసులు ఉన్నట్టు... వాళ్లు చేసిన ఆరోపణలు నిరూపిస్తే కచ్చితంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ చేశారు. లేకుంటే మంత్రి వెంకట్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి సభలో ముక్కు నేలకు రాసి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. దీనిపై కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పందిస్తూ తాను సిద్ధమని ప్రతిసవాల్ చేశారు. అయితే హౌస్‌కమిటీ వేయించాలన్నారు జగదీష్‌రెడ్డి.
ఈ వాడీవేడి సాగుతున్న టైంలో సభను మంత్రి శ్రీధర్ రెడ్డి కంట్రోల్ చేశారు. ప్రతిపక్షం ప్రవోక్ చేస్తోందని ఇది మంచిపద్ధతి కాదన్నారు. దీనికి మూల్యం చెల్లించుకుంటారని వార్నింగ్ ఇచ్చారు. దీనిపై కూడా జగదీష్‌రెడ్డి అభ్యంతరం చెప్పారు. విద్యుత్‌పై చరగాల్సిన చర్చ కాస్తా వేరే విషయాలపై సాగుతుండటంతో స్పీకర్ కలుగుచేసుకొని బీజేపీ సభ్యులకు అవకాశం ఇచ్చారు. దీన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేశారు. మైక్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ సభ్యులను వారించిన స్పీకర్ సబ్జెక్టుపైనే మాట్లాడాలని సూచించారు. అయితే తనపై, కేసీఆర్‌పై అధికార పార్టీ సభ్యులు చేసిన కామెంట్స్ రికార్డుల నుంచి తొలిగిస్తేనే తాను సబ్జెక్ట్‌పై మాట్లాడతామన్నారు. దీనికి స్పీకర్ ఓకే చెప్పడంతో సభ సజావుగా సాగింది.



# నేడే రుణమాఫీ

మొదటిపేజీ తరువాయి

సంగతి తెలిసిందే. లక్ష రూపాయల లోపు రుణాలు తీసుకున్నవారికి లబ్ధి చేకూరుస్తూ ప్రభుత్వం రుణమాఫీ మొదలు పెట్టింది. అయితే చాలామంది అర్హులకు ఆర్థిక సాయం అందలేదు. దీంతో గందరగోళం నెలకొంది. రైతుల నుంచి ఫిర్యాదులు తీసుకుని ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని అధికారులకు నేతలు ఆదేశాలిచ్చారు. ఈలోగా రెండో విడతకు వారు సన్నాహాలు చేయడం విశేషం. లక్షన్నర రూపాయల లోపు రుణం తీసుకున్నవారికి రెండో విడతలో భాగంగా రుణమాఫీ చేస్తారు.
రుణమాఫీ విషయంలో ప్రతిపక్ష బీఆర్ఎస్, ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు ఎక్కుపెట్టింది. రైతుబంధు నిధులు వేయకుండా.. వాటిని రుణమాఫీకి మళ్లించారని ఆరోపించారు బీఆర్ఎస్ నేతలు. అయితే ఈ విమర్శలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదు. తొలి విడత సందర్భంగా కాంగ్రెస్ నేతలు సంబరాల్లో పాల్గొన్నారు. రెండో విడత రుణమాఫీ ప్రక్రియను కూడా పెద్దఎత్తున ప్రచారం చేసుకోవాలనుకుంటున్నారు కాంగ్రెస్ నేతలు.


# పాతబస్తీ ఏమైనా ఓవైసీ జాగీరా?

మొదటిపేజీ తరువాయి

సిగ్గుచేటని ఫైరయ్యారు. పాతబస్తీలో ట్రాఫిక్ చలాన్లు కట్టకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా, చట్టాలను ఉల్లంఘిస్తూ అడ్డగోలుగా వ్యవహరిస్తున్న ఎంఐఎం గుండాలపై పోలీసులు చట్ట ప్రకారం తీసుకోవాల్సిందేనని స్పష్టంచేశారు. రాత్రి 10 తర్వాత ఓల్డ్ సిటీలో తానే ఉంటానని, పోలీసులు ఎట్లా వస్తారో చూస్తానని అక్బరుద్దీన్ బెదిరింపులకు దిగుతున్నా.. రాష్ట్ర ప్రభుత్వం మౌనంగా ఉండటం కాంగ్రెస్ చేతకానితనానికి నిదర్శనమని ఘాటు విమర్శలు చేశారు. రాత్రిపూట గుంపులు గుంపులుగా చేరి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నా.. బండ్లపై తిరుగుతూ రోడ్లమీద న్యూసెన్స్ క్రియేట్ చేసినా.. వారిని అడ్డుకోవడం పోలీసుల డ్యూటీ అని బండి తెలిపారు. పోలీసులు తమ డ్యూటీ చేయొద్దని చెప్పడానికి అక్బరుద్దీన్ ఎవరని సంజయ్ ప్రశ్నించారు. పాతబస్తీ లో కరెంట్ నష్టాలు రావడంలేదని అక్బరుద్దీన్ మాట్లాడితే ప్రభుత్వం వత్తాసు పలకడం సిగ్గుచేటని విరుచుకుపడ్డారు. సర్కారుకు దమ్ముంటే కరెంట్ నష్టాలపై శ్వేత పత్రం విడుదల చేయాలని కేంద్ర మంత్రి డిమాండ్ చేశారు. గతంలో బీఆర్ఎస్ కారు స్టీరింగ్ తమ చేతిలో ఉందన్నా అప్పటి సీఎం కేసీఆర్ ఏం పట్టనట్టే ఉన్నాడని, ఇప్పుడు రేవంత్ సర్కార్ కూడా మజ్లిస్ కు పూర్తిగా లొంగిపోతుందని పేర్కొన్నారు. పాతబస్తీ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం ఎదుట భారీ బహిరంగ సభ నిర్వహించి జైశ్రీరామ్ నినాదాలతో దద్దరిల్లిలా చేశామని, ఇప్పుడు పాతబస్తీ తమ అడ్డా ఎవరూ రావద్దంటే ఊరుకునేది లేదని బండి సంజయ్ హెచ్చరించారు. బీజేపీ సత్తా ఏంటో చూపిస్తామని, అక్బరుద్దీన్ కు తగిన బుద్ధి చెబుతామని వార్నింగ్ ఇచ్చారు. కొత్త చట్టాలను వ్యతిరేకిస్తూ అసెంబ్లీ తీర్మానం చేయాలంటూ అక్బరుద్దీన్ చేసిన వ్యాఖ్యలను బండి ఖండించారు. 15 నిముషాలు సమయమిస్తే హిందువులను నరికి చంపుతామని బహిరంగ వ్యాఖ్యలు చేసినా పాత చట్టాలలోని లొసుగుల ఆసరాగా చేసుకుని తప్పించుకున్నాడని ఫైరయ్యారు. కొత్త చట్టాలొస్తే శిక్ష తప్పించుకోలేరని తెలిసి వాటిని తప్పు పడుతుండటం సిగ్గుచేటని బండి విమర్శలు చేశారు.

# రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి మొండిచేయి

బిఆర్ఎస్ ప్రభుత్వం గత పది ఏళ్ల పాలనా కాలంలో ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసి, ప్రవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థలను ప్రోత్సహించింది. గడిచిన 10బడ్జెట్లలో విద్యారంగానికి అరకొర నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యకు మొండి చేయి చూపింది. దీనితో ప్రభుత్వ విద్యా సంస్థలలో కనీస మౌలిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలం చెందింది. బిఆర్ఎస్ పార్టీ అవలంబించిన అవినీతి, నియంతృత్వ, విద్యార్థి వ్యతిరేక విధానాలతో 2023 నవంబర్‌డిసెంబర్ నెలలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఓటమి చవిచూసింది.
తెలంగాణలో నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అనేక అంశాలతో పాటు ఎన్నికల సమయంలో ప్రభుత్వ విద్య పట్ల ప్రత్యేక దృష్టిని సారిస్తామని, అలాగే ప్రజలకు అనేక హామీలు ఇచ్చింది . రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రెండవ సారి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో 2024 25 వార్షిక బడ్జెట్ ను 2,91,159 కోట్ల తో ప్రవేశపెట్టింది. దీనిలో కేవలం 21,292 కోట్లు అంటే7.31 శాతం మాత్రమే ప్రభుత్వ విద్యారంగానికి కేటాయించారు. విద్యాశాఖకు మంత్రిని కేటాయించకుండా రెండోసారి విద్యారంగాకి బడ్జెట్ కేటాయించిన ప్రభుత్వంగా చరిత్రలో కాంగ్రెస్ పార్టీ నిలిచింది. వీరు కేటాయించిన బడ్జెట్ మరుగున పడిపోతున్న ప్రభుత్వ విద్యను గాడిలా పెట్టే విధంగా లేదు.విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించింది.ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలల మరియు యూనివర్సిటీలలో మౌలిక సదుపాయాలు లేక వెంటిలేషన్ పై ఉన్నాయి. గత పది సంవత్సరాలుగా ప్రభుత్వ విద్యా రంగం నిధుల లేమితో అనేక సమస్యల వలయంగా మారింది. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం కోసం ప్రత్యేకమైన గ్రాంట్లు విడుదల చేయాల్సిన అవసరం ఉంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో విద్యారంగానికి బడ్జెట్లో 15శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి



ఇప్పుడు 7.3 శాతం నిధులు మాత్రమే కేటాయించడం ద్వారా ఈ బడ్జెట్ కూడా కొత్త సీసాలో పాత సార మాదిరిగానే ఉంది. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ ఇస్తామని ప్రకటించిన కూడా 10సంవత్సరాలుగా విద్యార్థులకు ఇవ్వవలసిన సుమారు 8000 కోట్ల పైచిలుకు ఫీజు రియంబర్స్మెంట్స్,స్కాలర్షిప్స్ గురించి బడ్జెట్లో ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర ఎలాంటి ప్రణాళికలు లేవు. ఎన్నికల సమయంలో 6గ్యారంటీలలో యువ వికాసం 5వ గ్యారంటీ ఇందులో రెండు ఉప భాగాలు ఉన్నాయి.1)విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డులు.2)ప్రతీ మండలానికి తెలంగాణ ఇంటర్నేషనల్ పాఠశాల ఏర్పాటు చేస్తామని ఇది మా గ్యారెంటీ అని యువ వికాసాన్ని గురించి బడ్జెట్లో ప్రస్తావించలేదు.వాటి ఊసే ఎత్తలేదు. ప్రభుత్వ విద్యాసంస్థలను నిర్వీర్యం చేసి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు రెడ్ కార్పెట్ పరచడం, ఫీజుల దోపిడీకి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చే విధంగా వీరి బడ్జెట్ ఉంది. నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గత పాలకుల నిర్లక్ష్యంతో ధ్వంసమైన ప్రభుత్వ విద్యారంగాన్ని గాడిలో పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గత ప్రభుత్వ కాలంలో పాఠశాలల కేంద్రీకరణ పేరుతో మూసివేసిన 4,500 పైచిలుకు ప్రభుత్వ పాఠశాలను పునర్వ్యవస్థీకరించాలి. అలాగే అనేకమంది విద్యార్థుల ఆత్మహత్యలకు మారుపేరుగా మారిన "చైనా"(చైతన్య, నారాయణ) కాలేజీల గుర్తింపును రద్దుచేసి, ప్రైవేట్ యాజమాన్యాలపై ఫీజు నియంత్రణ కమిటీ వేసి నిరంతరం పనిచేసే విధంగా చూడాలి.
నేడు రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ యూనివర్సిటీలలో ఫీజులు ప్రైవేట్ యూనివర్సిటీలతో పాటు పెరగడం వలన పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారు. అలాగే రాష్ట్రంలో ఉన్న అన్ని సంక్షేమ హాస్టల్స్ కు సొంత భవనాలు నిర్మించి, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్స్ చార్జీలను పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందే విధంగా చూడాలి. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉస్మానియా యూనివర్సిటీకి సెంటినరీ సెలబ్రేషన్స్ సందర్భంగా వెయ్యి కోట్లు ఇస్తామని మాట తప్పింది. ఈ ప్రభుత్వం అయినా సరిపడ నిధులు కేటాయిస్తుందేమో అని అనుకుంటే రాష్ట్రంలో ఉన్నత విద్యా వ్యవస్థకు ఆయువు పట్టైనా యూనివర్సిటీల అభివృద్ధికి 500 కోట్లు కేటాయించి అందులో 100 కోట్లు ఉస్మానియా యూనివర్సిటీకి, మరో 100 కోట్లు మహిళా యూనివర్సిటీ కి మిగతా యూనివర్సిటీలకి 300 కోట్లు కేటాయించారు. కేవలం ఒక్క ఉస్మానియా యూనివర్సిటీకి 1000 కోట్ల వరకు అవసరం ఉంది. ఇవి యూనివర్సిటీ నిర్వాహనకు, టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది జీతభత్యాకే సరిపోదు. యూనివర్సిటీ నిర్వాహన కోసం యూనివర్సిటీల అధికారులు ఇప్పటికే విద్యార్థుల పై కోర్స్ ఫీజులను, ఎగ్జామినేషన్ మరియు మెస్ ఫీజులను పెంచి విద్యార్థుల పైన ఆర్థిక భారాన్ని మోపుతున్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ నిర్వాకంతో ఈ భారం విద్యార్థులపై మరింత పెరగనుంది. బడ్జెట్ లో నూతన విద్యాసంస్థల ఏర్పాటు ప్రస్తావన లేదు. ఎన్నికల్లో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి బడ్జెట్ ను కేటాయించలేదు. కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల్లో విద్యార్థులకు నిరుద్యోగులకు అనేక హామీలు ఇచ్చింది ఆ హామీలను అమలు చేయాలంటే ఈ బడ్జెట్ ఏ మాత్రం సరిపోదు.
పోటీ పరీక్షలు వాయిదా వేయమని నిరుద్యోగులు అడిగితే జాబ్ క్యాలెండర్ వేస్తామని దాని ద్వారానే పోస్టులను భర్తీ చేస్తామని, జాబ్ క్యాలెండర్ విధివిధానాలను అసెంబ్లీ సమావేశాల్లో ఖరారు చేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం "జాబ్ క్యాలెండర్" త్వరలో ఇస్తామని దాటవేత ధోరణిని ప్రదర్శించి, ఎన్నో ఆశలతో, కలలతో ఎదురుచూస్తున్న నిరుద్యోగులను ఇది తీవ్రంగా మోసగించడమే అవుతుంది.
రాష్ట్ర బడ్జెట్ ను పరిశీలిస్తే గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి మధ్య ఎలాంటి మౌలికపరమైన తేడా లేదనిపిస్తుంది. ఏ అంశంపై కూడా స్పష్టమైన విధివిధానాలను, పాలసీలను ప్రకటించకపోవడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతారహిత్యాన్ని తెలియజేస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయి 8 నెలలు గడుస్తున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడానికి స్పష్టమైన ప్రకటనని ఇవ్వకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుకునేందుకు విద్యార్థులకు,నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు విషయంలో విఫలమయింది.

**కంచన పల్లి శ్రీను**
**పిడిఎస్ యు రాష్ట్ర నేత**

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
మంగళవారం, 30.07.2024
హైదరాబాద్




# రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుపై ప్రభుత్వం పునరాలోచించాలి

**సూర్యాపేట, విశాలభారతి** రాష్ట్ర ప్రభుత్వం భూముల రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుపై పునరాలోచించాలని, ఒకవేళ మార్కెట్ వ్యాల్యూ పెంచితే రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ తగ్గించాలని, 3 శాతం పర్సంటేజ్ చేయాలని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు సావిత్రిబాయి పూలే జాతీయ విశిష్ట సేవా అవార్డు గ్రహీత పంతంగి వీరస్వామి గౌడ్ కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రిజిస్ట్రేషన్ చార్జీలను గత ప్రభుత్వం పెంచిందని గుర్తు చేశారు. తిరిగి నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచితే సామాన్య ప్రజలకు ఇబ్బందిగా మారే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుతో రియల్ ఎస్టేట్ రంగం కుదేలు కానుందని వివరించారు. ప్రస్తుతం కొనసాగుతున్న చార్జీలని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఒకవేళ భూముల మార్కెట్ వ్యాల్యూ పెంచితే రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ తగ్గించాలి 3 శాతం పర్సెంట్ చేయాలని, గతంలో ఎల్ అర్ ఎస్ కోసం ఆన్లైన్లో 10,000 రూపాయలు చెల్లించిన వారికి మున్సిపాలిటీ అధికారులు ఆప్షన్ తీసుకోవట్లేదని చెబుతున్నారని,అవి కూడా ఎల్ఆర్ఎస్ పెండింగ్ లేకుండా రెగ్యులర్ చేసేటట్టు ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. సూర్యాపేటలో కృష్ణ కాలనీలో గత 20 సంవత్సరాల క్రితమే సబ్ రిజిస్టర్ కార్యాలయానికి ఎనిమిది గుంటల స్థలం భూమి యజమానులు సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసుకు రిజిస్ట్రేషన్ చేశారని, కావున దానికి నిధులు కేటాయించాలని సూర్యాపేట జిల్లా ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కొత్త భవనాలు ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, రియల్ ఎస్టేట్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్.జే.ఎఫ్ జిల్లా కోశాధికారిగా భాషిపాక ఎల్లేష్



**దేవరుప్పుల విశాల భారతి** జనగామ జిల్లా కేంద్రం బతుకమ్మకుంట సమీపంలోని వైఎస్ఎస్ఆర్ భవన్ లో సోమవారం మాదిగ జర్నలిస్ట్ ఫోరం (ఎమ్.జే.ఎఫ్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా కన్వీనర్ కాసాని ఉపేందర్ మాదిగ ఆధ్వర్యంలో జిల్లాలోని మాదిగ జర్నలిస్టుల సమావేశం ఏర్పాటు చేసి జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అందులో భాగంగా దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన జర్నలిస్ట్ సూర్య దినపత్రిక రిపోర్టర్ భాషిపాక ఎల్లేష్ ను ఎమ్.జే.ఎఫ్ జనగామ జిల్లా కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మాదిగ జర్నలిస్టుల హక్కుల సాధన కోసం పోరాడుతామన్నారు. మాదిగ జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు మాదిగ జర్నలిస్టులకు అందే విధంగా కృషి చేయాలన్నారు. జర్నలిస్టుల పై దాడులు చేసే దుండగులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్.జే.ఎఫ్ జాతీయ ఇంచార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఉమ్మడి వరంగల్ జిల్లా బాధ్యులు కుమార్, నూతన అధ్యక్షులు రవి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 82,593 మంది రైతు కుటుంబాలకు రుణమాఫీ

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట, విశాలభారతి** ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీ పథకం అమలు జిల్లాలో రెండు విడతలు కలిపి 82,593 రైతు కుటుంబాలకు రైతు రుణమాఫీ నిధులు మంజూరయ్యాయని, మొదటి విడతగా లక్ష రూపాయల లోపు 56,217 మంది రైతు కుటుంబాలకు 282.78 కోట్ల రూపాయలు మంజూరూ కాగా, సెకండ్ ఫేసులో లక్ష నుండి 1,50,000 వరకు రుణం తీసుకున్న 26,376 మంది రైతు కుటుంబాలకు 250 కోట్లు 30వ తారీఖున రైతులకు వారి ఖాతాలో జమ కానున్నాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు దఫాలుగా జిల్లాలో రైతులకు రుణమాఫీ కింద 532.78 కోట్ల రూపాయలు ప్రభుత్వం విడుదల చేసిందని, రెండో విడత రుణమాఫీ పథకం అమలు మంగళవారం ఉదయం 11 గంటలకు సూర్యాపేట లోని కలెక్టరేట్ కార్యాలయ సమావేశం మందిరంలో జరుగుతుందని, కావున రైతులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులందరూ సకాలంలో హాజరు కావాల్సిందిగా కలెక్టర్ కోరారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్ అందజేత

**మునుగోడు, విశాల భారతి** మునుగోడు మండల కేంద్రంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, సాగర్ల లింగస్వామి, మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్, మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న,పాల్వాయి జితేందర్ రెడ్డి, ఆరేళ్ల సైదులు సింగం గిరి, ఇరుకులపాటి మధు, ప్రేమ్ సాగర్, సాగర్,పందుల ఉదయ్ దుబ్బ రవి మునుగోటి సాయి ఈద పవన్ బెల్లి పూర్ణ జిట్టగోని సైదులు, ఈద రాములు దుబ్బ ప్రభాకర్ వరికుప్పల వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# రావూస్ కోచింగ్ సెంటరే బాధ్యత వహించాలి

- జాజుల లింగంగౌడ్



**సికింద్రాబాద్ ,విశాలభారతి :**ఐఏఎస్,ఐపీఎస్ సాధించాలనే లక్ష్యంతో దేశ రాజధాని ఢిల్లీ బాటబడిన ముగ్గురు విద్యార్థులు సెల్లార్ నీటి గుంతలు చిక్కుకొని మృతిచెందించడం చాలా బాధాకరమైన విషయమని వారికి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రావుస్ కోచింగ్ సెంటర్ సెల్లార్ లో పార్కింగ్,స్టోర్ రూమ్ కు ఉపయోగించవలసిన స్థలాన్ని నిబంధనలకు విరుద్ధంగా అక్కడ లైబ్రరీ చేయడం వల్లే ఈ ఘోర ప్రమాదం జరిగిందని అన్నారు. చనిపోయిన కుటుంభలకు రావుస్ కోచింగ్ సెంటర్ అన్ని విధాల ఆదుకోవాలని లింగంగౌడ్ డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం మృతుల కుటుంబాలకు ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు.



# పనులు నిలిచాయి..నిధులు ఇవ్వండి

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి
- పటాన్ చెరు మార్కెట్ యార్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతి

**పటాన్ చెరు,విశాలభారతి;** నిధులు కొరతతో పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్మిస్తున్న దుకాణాల సముదాయం పనులు నిలిచాయని.. నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కోరారు. సోమవారం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మంత్రి తుమ్మల నాగేశ్వరరావును విజ్ఞప్తి చేశారు.సోమవారం హైదరాబాద్ లోని మంత్రి నివాసంలో కలిసి ఎమ్మెల్యే వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్మిస్తున్న నూతన దుకాణాల సముదాయం నిర్మాణ పనులకు సంబంధించిన నిధుల అంశంపై చర్చించి, నిధుల విడుదలకు ఆదేశాలు జారీచేయాలని మంత్రిని కోరారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న వ్యవసాయ మార్కెట్ యార్డులో 20 కోట్ల 40 లక్షల రూపాయల వ్యయంతో 168 దుకాణాల సముదాయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించడం జరిగిందని మంత్రికి తెలిపారు. నిధుల కొరత మూలంగా పనులు మధ్యలోనే నిలిపివేయడం జరిగిందని, వెంటనే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభమయ్యేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు త్వరలోనే ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేస్తామని హామీ ఇచ్చినట్టు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు.



# ఎస్ఎంఆర్ వినయ్ సిటీ గేటెడ్ కమ్యూనిటీ అధ్యక్షుడిగా కింగ్ జాన్సన్ కొయ్యడ

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మియాపూర్‌లోని ఎస్ఎంఆర్ వినయ్ సిటీ గేటెడ్ కమ్యూనిటీ (స్కోవా) లో ఆదివారం జరిగిన ఎన్నికల్లో.. అధ్యక్షుడిగా కొయ్యాడ కింగ్ జాన్సన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .ఈ విషయాన్ని స్కోవా ఎన్నికల సంఘం ఆదివారం అధికారికంగా వెల్లడించింది.ఈ సందర్భంగా అధ్యక్షుడు జాన్సన్ మాట్లాడుతూ.. గత నాలుగేళ్ల నుంచి మెయింటనెన్స్ పెంచకుండా.. అభివృద్ధి పనుల్ని చేపట్టడం వల్ల నివాసితులు తమపై పూర్తిగా నమ్మకం ఉంచారని తెలిపారు. ప్రధాన కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ.. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేలా కమ్యూనిటీని తీర్చిదిద్దుతామని అన్నారు. కోశాధికారి ఎం. నవీన్ మాట్లాడుతూ.. రెసిడెంట్స్ తమ మీద పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వచ్చే రెండేళ్లు పలు అభివృద్ధి పనుల్ని చేపడతామని చెప్పారు.

**నూతన కమిటీ సభ్యులు:**
అధ్యక్షుడు: కింగ్ జాన్సన్ కొయ్యడ, ఉపాధ్యక్షుడు: హిమాన్షు, ప్రధాన కార్యదర్శి: సురేష్, కార్యదర్శి: సతీష్ వావ్ధానే, జాయింట్ సెక్రటరీ: దీపక్ ఖత్రీ, ట్రెజరర్: ఎం నవీన్, జాయింట్ ట్రెజరర్: అంకుర్ అగర్వాల్. ఇతర కమిటీ సభ్యులుగా సింధూరి, మధుమితా నాయక్, ధనుంజయ్ పాణిగ్రహీ, అర్ధేందు శేఖర్ దాస్, కె హిమబిందు, నితిన్ మిశ్రా, ఆనంద్ పాండే, సామ్యూల్ బీరా ఎన్నికయ్యారు.




# ఎన్నో ఏళ్లుగా భూవివాదం

- ఇరు వర్గాల భూతగాదం
- భూ బాధితులపై రౌడీ షీట్ ఓపెన్ చేస్తాన్న సీఐ
- ఫోన్ కాల్ ఆడియో వాట్సాప్ గ్రూపులలో చక్కర్లు
- కేసు విషయమై యాచారం పోలీస్ స్టేషన్ ను విజిట్ చేసిన ఇబ్రహీంపట్నం ఏసిపి

**ఇబ్రహీంపట్నం , విశాలభారతి ;**25 ఏళ్లుగా భూతగాదా కొనసాగుతోంది. కోర్టులో కేసు నడుస్తూ ఉండగా కొన్ని రోజులుగా ఇరువర్గాల మధ్య గొడవలు జరుగుతున్నాయి. అపోజిషన్ భూమి వద్దకు వెళ్లొద్దంటూ సీఐ శంకర్ కుమార్, రౌడీ షీట్ ఓపెన్ చేస్తానంటూ హెచ్చరించిన ఆడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ విషయంపై ఏసీపీ కెవీపీ రాజు, యాచారం పోలీస్ స్టేషన్ కి వచ్చి వివరాలు తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. మండలంలోని కిషన్ పల్లి, గ్రామానికి చెందిన పాల బజారుకు నల్లవెల్లి గ్రామం రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్లు 736, 738, 757, 758, 759 లో 36 ఎకరాల 29 గుంటల భూమి ఉంది 1999 లో గ్రామ పెద్దల సమక్షంలో తన ఇద్దరు కుమారులకు ఒప్పందం ప్రకారం పాల సోమయ్యకు 18 ఎకరాల 22 గుంటలు పాల మల్లయ్య కు 17 ఎకరాల 12 భూమిని పంచి ఇచ్చారు. గుట్టలు, చెట్లతో ఉన్న తన వాటాగా వచ్చిన భూమిని పాల సోమయ్య సాగుకు యోగ్యంగా మలుచుకున్నాడని వివరించారు. 1 ఎకరం 10 గుంటల భూమి తక్కువగా వచ్చిందని 2015 నుంచి పాల మల్లయ్య మనవళ్లు అనేకసార్లు అక్రమంగా పాల సోమయ్య భూమిలోకి చొరబడి దాడులు చేయగా వారిపై 5 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. పాల సోమయ్య మనవాళ్లు రాజు మధుకర్ 100కు ఫోన్ చేస్తే పోలీసులు పాల మల్లయ్య కుటుంబ సభ్యులను పోలీసులు పిలిచారని సీఐ శంకర్ కుమార్ కోర్టులో కేసు నడుస్తోందని ఆర్డర్ కాపీ తెచ్చుకుంటే న్యాయం చేస్తామని చెప్పినట్లు వివరించారు. పదేళ్ల నుంచి ప్రతి సీఐని కేసు గురించి మాట్లాడినప్పుడు వేధిస్తున్నారని సోషల్ మీడియా వేదికగా బదనాం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎల్బీనగర్ కోర్టులో కేసు పెండింగ్లో ఉందని అన్నారు. పాల మల్లయ్య కుటుంబ సభ్యులు సీఐ వేధిస్తున్నాడని ఆరోపణలు చేస్తున్నారు.



# మాజీ మంత్రి ముఖేశ్ గౌడ్ కు నివాళి

- కిరణ్ కుమార్ రెడ్డి, కేటీఆర్, పలువురు కీలక నేతల హాజరు
- పార్టీలకతీతంగా వచ్చిన నాయకులు




విశాలభారతి, హైదరాబాద్ :మాజీ మంత్రి, దివంగత నేత ముఖేష్ గౌడ్ 5వ వర్ధంతి నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో సోమవారం నిర్వహించారు. కాగా ఆయన చిత్రపటానికి పలువురు కీలక నాయకులు నివాళులర్పించారు. ముఖేశ్ గౌడ్ తనయుడు విక్రమ్ గౌడ్ ఈ సంస్మరణ సభకు పార్టీలకతీతంగా అందరు రాజకీయ నేతలకు ఆహ్వానం పంపించారు. దీంతో ఈ సంస్మరణ సభకు పార్టీలకతీతంగా నాయకులు తరలివచ్చారు. వారంతా ముఖేశ్ గౌడ్ చిత్రపటానికి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈ సంస్మరణ సభకు మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రులు కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, మాగంటి గోపీనాథ్, పద్మారావు గౌడ్, మక్కన్ సింగ్, రాజాసింగ్, ఎమ్మెల్సీ ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి, విష్ణు వర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు ఫిరోజ్ ఖాన్ హాజరై తదితరులు తరలివచ్చారు.



# ఉద్యమకారుల హామీలను వెంటనే నెరవేర్చాలి

- సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్ రాంబాబు ముదిరాజ్


**సికింద్రాబాద్ ,విశాలభారతి :**సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్,టియుఎఫ్ రాంబాబు ముదిరాజ్ ఆధ్వర్యంలో సోమవారం సీతాఫల్ మండి లోగల డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. రాంబాబు మాట్లాడుతూ. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చడంతో పాటుగా తెలంగాణ అమర వీరుల కుటుంబాలను కూడా ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం, సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్ రాంబాబు కోరారు. సీఎం ముఖ్యమంత్రి కి వినతి పత్రం ఫ్యాక్ ద్వారా పంపారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో భాగస్వామ్యులైన ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ తన ఎన్నిక మ్యానిఫెస్టోలో ప్రతి ఉద్యమకారునికి 250 గజముల ఇంటి స్థలం, గౌరవ పెన్షన్ మరియు ఉద్యమకారునిగా గుర్తింపు కార్డు ఇస్తామని వాగ్దానం చేసింది. ప్రస్తుత అసెంబ్లీ సమావేశంలో స్పష్టమైన ప్రకటన చేయాలని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షులు సీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహించమన్నారు. ఈ కార్యక్రమంలో దయానంద్, లక్ష్మణ్, నర్సింహాచారి, మల్లూరి అనిల్, జగన్, శ్యామ్రావు,జగ్లీష్, జానకిరామ్,ఆర్.కె. భూపాల్, ఉద్యమకారులు పాల్గొన్నారు.



# మామూలు ఇచ్చుకో బెల్ట్ షాపు పెట్టుకో

- పోలీసుల నిర్లక్ష్యమే బెల్ట్ షాపుల జోరు
- తూర్పు డివిజన్ ఎక్సేంజ్ శాఖ పోలీసులు
- మేడిపల్లి పోలీస్ చేతులెత్తేయడంతో బెల్ట్ షాపులకు పండుగ

**బోడుప్పల్ , విశాలభారతి:**బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12 వ, 13 వ, డివిజన్లోని బెల్ట్ షాపులు ఆదివారం తెల్లవారుజామున నుండి సోమవారం తెల్లవారుజాము వరకు సుమారు ఒక్కొక్క బెల్ట్ షాపు వ్యక్తి లక్ష రూపాయలకు పైగా సంపాదించినారు. తెలంగాణ రాష్ట్రం లో అతి పెద్ద పండుగ బోనాల పండుగ రాష్ట్ర రాజధానిలోని బోనాలు ఒకేరోజు జరగడంతో 27వ తేదీ సాయంత్రం మద్యం షాపులు, బార్లు, కల్లు దుకాణాలు, అధికారులు మూసివేస్తారు. ఈ సంవత్సరం రాజధానితో పాటు దగ్గర్లో ఉన్న ప్రాంతాలు ఆషాడం చివరి వారం బోనాలు చేయడం జరిగింది. బోడుప్పల్లో బెల్ట్ షాపులకు విపరీతమైన తాగుబోతుల గిరాకీ పెరిగింది. నడిసిటిలో బెల్ట్ షాపులు ఉండవు అందుకని బోడుప్పల్ కి బైకులపై ఆదివారం రోజున సోమవారం ఉదయం వరకు చెక్కర్లు కొడుతూ కోటర్లు కొనుక్కుంటున్నారు. షాప్ ధర 160 ఉంటే బెల్ట్ షాపులో 300ల రూపాయలకు పలికింది.అది ఒరిజినల్ మధ్యమ లేక కల్తీ మద్యం అని చూడరు. కొనుకోవడం తాగడం రోడ్లపై పడడం రోడ్డు ప్రమాదం జరగడం. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన తర్వాత స్వయాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అసెంబ్లీ సాక్షిగా బెల్ట్ షాపులు తొలగిస్తామని ప్రకటించినాడు. కానీ, ఆరు నెలలు గడుస్తున్న అవి మాటలకే పరిమితమైన, పోలీసులు ఎలాంటి బెల్ట్ షాపులను తొలగించలేదు. ఇప్పుడు జోరుగా మామూలు వసూలు చేస్తున్నారని, బెల్ట్ షాప్ యజమానులే చెప్తున్నారు. ప్రభుత్వం ఒక దిక్కు బెల్ట్ షాపులను తొలగించమని ప్రకటిస్తే బెల్ట్ షాపులను తనిఖీలు చేసి కఠినమైన సెక్షన్లు వేయలేని స్థితిలో పోలీస్ వ్యవస్థ ఉంది. మేడిపల్లి ప్రాంతంలో అనేక బెల్ట్ షాపులు ఉన్నాయని వాటి యొక్క సమాచారం పోలీసులకు తెలిసి వాటిని తొలగించలేదు.ఎందుకంటే వారి దగ్గర నుండి ఎంతో కొంత వసూలు చేసుకుంటున్నారని ప్రజలు అనుకుంటున్నారు. రోజు రోజుకి పెరిగిపోతున్న మత్తు పదార్థాలకు యువతను రక్షించడం లేదు. పోలీసులు బెల్ట్ షాపులనే తొలగించలేని వారు డ్రగ్స్ గంజాయిని ఏ విధంగా కఠినంగా వెవరిస్తారో చూడాలని ప్రజలు ఆలోచిస్తున్నారు.



# దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేయాలి

■ దొనకంటి నర్సయ్య, ఆర్మూర్ మహేష్

**బాల్కొండ, విశాల భారతి:** ఇసుకను అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని అడ్డుకున్న బీఆర్ఎస్ కార్యకర్తపై దాడికి పాల్పడిన కాంగ్రెస్ కార్యకర్తలను వేంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం భీమ్‌గల్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేశారు. ఈ సందర్భంగా భీమ్‌గల్ మండల అధ్యక్షుడు దొనకంటి నర్సయ్య, మాజీ ఎంపిపి ఆర్మూర్ మహేష్ మాట్లాడుతూ.. బెజ్జోర గ్రామంలోని కప్పల వాగు నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా, గత కొన్ని నెలలుగా తరలిస్తున్నారని తెలిపారు.cఈ విషయంపై మండల, జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. అనుమతులు లేకుండా ఇసుకను వాగులో నుండి తోడవడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పాడుతుందని అన్నారు. అక్రమ ఇసుకను ఎందుకు తరలిస్తున్నారని అడిగిన బీఆర్ఎస్ కార్యకర్తపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడాని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన దాడి చేసిన వారిని ఇప్పటి వరకు అరెస్ట్ చేయకపోవడంపై మడ్డి పడ్డారు. దాడి చేసిన వారిని అరెస్ట్ చేయకుంటే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు తెలుపుతుమని హెచ్చరించారు. ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులను పోలిసులు చెదరగొట్టె సమయంలో పోలిసులకు,బీఆర్ఎస్ కార్యకర్తలకు వాగ్వాదం చోటు చేసుకుంది. ఆనంతరం పోలీసులు వారికి సర్దిచేపడంతో ధర్నాను విరమించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి చౌట్ పల్లి రవి,మాజీ జడ్పీ కోప్షన్ సభ్యుడు మొహిజ్,నాయకులు శర్మ నాయక్,సుర్జీల్, తదితరులు పాల్గొన్నారు.




# నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ జిల్లా చైర్మన్ గా మద్దెబోయిన రాజు

**కరకగూడెం, విశాలభారతి:** హైదరాబాదులోని తెలంగాణ సార్వత్రిక పరిషత్ అబిడ్స్ వేదికగా ఆదివారం నాడు డెలిగేట్స్ లో గ్రేట్ అండ్ మీట్ కన్స్యూమర్ అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం మండలానికి చెందిన మద్దెబోయిన రాజుని నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చైర్మన్ గా నియమించడం జరిగింది. కాగా నేషనల్ కన్స్యూమర్ రైట్స్ ఫౌండర్,జాతీయ చైర్మన్ డాక్టర్ ఎం వి ఎల్ నాగేశ్వర రావు, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ అండ్ శ్రీకాంత్ గౌడ్ మద్దెబోయిన రాజుకు నియామక పత్రం, సంస్థ ఐడి కార్డు అందించారు.

# విద్యాశాఖ అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలి

■ ఆగస్టు 3న జిల్లా కేంద్రంలో జరుగబోయే ధర్నాను విజయవంతం చేయండి



**మహబూబాబాద్, విశాలభారతి:** జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ టీఎస్ యుటిఎఫ్ జిల్లా శాఖ ఆగస్టు మూడున తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ మరిపెడ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవర్ధన్ , ప్రభాకర్లు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారిగా రామారావు, వచ్చిన దగ్గరి నుండి కార్యాలయం మొత్తం అక్రమాలపుట్టగా మారిందన్నారు. అక్రమ డిప్యూటేషన్లతో పాఠశాలలో ఉండాల్సిన కొందరు ఉపాధ్యాయులు డిఈఓ కార్యాలయంలో చేరి వారిష్టారాజ్యంగా అవినీతి కార్యక్రమాలు చేస్తున్నారని వారు దుయ్యపట్టారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి నందిగామ జనార్ధనా చారి, శ్యామ్, మంగు పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా సాయి భోజన్



**మంచిర్యాల విశాల భారతి** బెల్లంపల్లిలో జాగిని స్నేహ పుట్టినరోజు సందర్భంగా వారి తల్లి తండ్రి గరేపల్లి ఉమాశ్రీనివాస్ ఇచ్చిన ఆర్థిక సహకారంతో సోమవారం మధ్యాహ్నం సాయి భోజన్ అన్నదానం పంచినట్లు సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్‌రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు చోట్ల యాచకులకు, మానసిక వికలాంగులకు, వృద్ధులకు, అనాథలకు, రోగులకు, పేదవారికి, అన్నార్తులకు అన్నదానం పంచినట్లు పేర్కొంటూ, బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాంఅన్నదానంతో తృప్తి పరుద్దాం.. సేవే లక్ష్యం సేవే మార్గంగా ట్రస్ట్ కొనసాగుతుందని మానవసేవే మాధవసేవ అని త్రవిద్య శ్ర విద్య త్రయాక్షర్,సేవా ట్రస్ట్ ద్వారా తెలియజేస్తూ. ఈ కార్యక్రమంలో సేవా ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్ ట్రస్ట్ సభ్యులు,సేవకులు శ్రీనివాస్ మని వర్షిత్ పాల్గొన్నారు. అన్నదానం చేయలనుకున్నవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ట్రస్ట్ ఫౌండర్స్ 9959269975, 9949041595 ట్రస్ట్ వారిని సంప్రదించగలరు.

# ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్‌గా జాహ్లా



**శాలిగౌరారం, విశాలభారతి:** ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్ గా ముడావత్ జాహ్లా సోమవారం భాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ మేనేజర్ గా పనిచేసిన ప్రవీణ్ కుమార్ హన్మకొండ కు బదిలీ పై వెళ్లారు. ఈ సందర్భంగా మేనేజర్ జాహ్లా మాట్లాడుతూ బ్యాంక్ సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# శారీరక వికలాంగుల రోస్టర్ 10లోపు తగ్గించాలి

■ ఎన్ పి ఆర్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం. అడివయ్య



**సూర్యాపేట, విశాలభారతి** వికలాంగుల ఉద్యోగ నియామకాలల్లో శారీరక వికలాంగుల రోస్టర్ 10లోపు తగ్గించాలని, వికలాంగుల పెన్షన్ 6,000లకు పెంచి వెంటనే అమలు చేయాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని ఎన్ పి ఆర్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం. అడివయ్య హెచ్చరించారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్ పి ఆర్ డి ) సూర్యాపేట జిల్లా 3వ మహాసభ సోమవారం సూర్యాపేట పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో సంఘం అధ్యక్షులు ఏ. లింగన్న అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన ఎన్ పి ఆర్ డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వికలాంగుల కోసం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాల్లో అక్రమాలు ఉన్నాయని, ఆర్థిక నిర్వహణ సక్రమంగా అమలు చేయడం లేదని, నిధుల పర్యవేక్షణ చేయడంలో వికలాంగుల సంక్షేమ శాఖ విఫలం చెందుతుందని కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ రిపోర్ట్ వెల్లడించిందన్నారు. దేశంలో 1015 శాతం మంది వికలాంగులు ఉన్నారని అంచనా వేస్తున్నారని, పాలకులు అనుసరిస్తున్న విధానాల మూలంగా వికలాంగుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని ఆవేదన వెలిబుచ్చారు. డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంపవర్మెంట్ పర్సన్ విత్ డిజేబులిటీ 2021 22 వార్షిక రిపోర్ట్ ప్రకారం 67,09,894 మందికి యూడిఐడి కార్డులు జారీచేసిందని, దేశవ్యాప్తంగా 1,74,25,094 మందికి వైకల్య ధ్రువీకరణ పత్రాలు జారీ అయితే 67.09 లక్షల మందికి యూడిఐడి కార్డులు జారీ చేసినారని తెలిపారు. పాఠశాలలకు వెళుతున్న వైకల్యం కలిగిన విద్యార్థులను గుర్తించేందుకు ప్రతి ఐదేండ్లకు ఒకసారి సర్వే చేయాలని, 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం సెక్షన్ 17(ఏ) పేర్కొందని అన్నారు. కానీ దేశంలో ఎక్కడా కూడా ఇటువంటి సర్వేలు చేయడం లేదని, గ్రామపంచాయతీ, అంగన్వాడీ, ఆశా వర్కర్ల ద్వారా వికలాంగుల వివరాలను గ్రామ స్థాయిలో సేకరిస్తే వికలాంగుల సమగ్ర సమాచారం సేకరించాలని డిమాండ్ చేశారు. వికలాంగుల కోసం అమలులో ఉన్న నేషనల్ ట్రస్ట్, నేషనల్ పాలసీ, అంటీజం యాక్ట్ వంటివి అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందుతుందని విమర్శించారు. ఎన్ పి ఆర్ డి రాష్ట్ర అధ్యక్షులు కె.వెంకట్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపుల్లో వికలాంగులకు తీవ్ర అన్యాయం చేసినాయని అన్నారు. 5 శాతం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం లెక్కల ప్రకారం 10.48 లక్షల మంది వికలాంగులు ఉన్నారని, తెలంగాణ దిశబ్లెడ్ స్టడీ ఇండియా రిపోర్ట్ ప్రకారం 43.02 లక్షల మంది ఒక్కటి కంటే ఎక్కువ వైకల్యాలు కలిగిన వారు ఉన్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 12.2శాతం వికలాంగులున్నారని, రాజకీయ పార్టీలు వికలాంగుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నయని అన్నారు. ఈ మహాసభలో జిల్లా అధ్యక్షులు ఏ.లింగన్న, కార్యదర్శి వి. వెంకన్న, జిల్లా నాయకులు చిన్నపంగి నర్సయ్య, అర్షియా,కృష్ణ,వీరమళ్లు, బిక్షపతి, వనిత, నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# నిత్యావసర సరుకుల పంపిణీ

■ గుండాల స్థానిక ప్రజా ప్రతినిధులు

**భద్రాచలం, విశాలభారతి:** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గుండాల సచివాలయ పరిధిలోని పాత గుండాల గ్రామంలో అంగన్వాడి కార్యాలయంలో వరద బాధితులకు ప్రభుత్వం అందించిన నిత్యవసర సరుకులను, ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి, గుండాల స్థానిక ప్రజాప్రతినిధులు లబ్ధిదారులకు పంచడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ గుండాల గ్రామంలో నివసిస్తున్న 113 మంది లబ్ధిదారులకు, ఒక్కొక్కరికి ప్రభుత్వం 25 కేజీల బియ్యం, ఒక కేజీ కందిపప్పు, ఒక లీటర్ వంటనూనె ప్యాకెట్ ను ఇవ్వగా ఈ నిత్యవసర సరుకులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రతి లబ్ధిదారునికి పంచడం జరిగిందనీ ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గుండి సీతాలక్ష్మి, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రావి మాధవరావు, పంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వరరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రవీంద్ర, అగ్రికల్చర్ అసిస్టెంట్ లక్ష్మణ్, సచివాలయ పోలీస్ శాంతి, సచివాలయ సిబ్బంది స్థానిక లబ్ధిదారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మెస్, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలి

■ కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి డిమాండ్

**సూర్యాపేట, విశాలభారతి** పెండింగ్ లో ఉన్న సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని, ఏళ్ల తరబడి కొనసాగుతున్న హాస్టల్ భవనాలకు మరమ్మతులు చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి డిమాండ్ చేశారు. కెవిపిఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న సంక్షేమ హాస్టల్లో యాత్రలో భాగంగా సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్సీ బి, ఏ2, బి2, కళాశాల వసతి గృహం, బిసి బాలికల హాస్టల్ లో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్ లో విద్యార్థులకు సరిపడే విధంగా వసతి సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఏళ్ల తరబడి అద్దె భవనాల్లో కొనసాగుతున్న కొన్ని హాస్టల్లో పెచ్చులు ఊడి విద్యార్థుల పై పడే ప్రమాదం ఉందని, వెంటనే వాటికి మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. కొన్ని హాస్టల్లో కరెంటు పోతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా అధికారులు చేయడం లేదని, ప్రస్తుతం వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రభలుతుండడంతో వెంటనే విద్యార్థులకు డాక్టర్ల ద్వారా హెల్త్ చెకప్ లు నిర్వహించాలని కోరారు. ప్రతి హాస్టల్లో మెడికల్ కిట్ లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు టేకుల సుధాకర్, జిల్లా నాయకులు దేవరకొండ గిరి, నెమ్మది మనోజ్, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

**బెల్లంపల్లి, విశాల భారతి** డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని బెల్లంపల్లి ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు కోరారు. ఈ మేరకు సీపీఎం బస్సు యాత్రకు వచ్చిన రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంకు వినతిపత్రం సమర్పించారు. మహాలక్ష్మి పథకంతో ఆటో డ్రైవర్లు వీధిన పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. చాలా మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకుడు కట్ట రామ్ కుమార్, ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



# సి & యం.డి బలరాంకు జన్మదిన శుభాకాంక్షలు

■ గరిగంటి కుమార్

■ పేదలకు పెద్ద ఎత్తున అన్నదానం..

**హైదరాబాద్, విశాల భారతి** సి & యండి బలరాం జన్మదినం సందర్భంగా ఆర్ జీ వన్ లెవెన్ ఇంగ్లాండ్ న్ మైండ్లో పనిచేస్తున్న గరిగంటి కుమార్ హైదరాబాద్ లో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సిఎండి బలరాం జన్మదినం సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. అనంతరం ఆయనకు చిత్రపటం అందజేసారు. ఆపై కుమార్ మాట్లాడుతూ మంచి మనసున్న సిఎండి బలరాం ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గరిగంటి కుమార్, జర్నలిస్ట్ బుల్లి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



# వరి నాట్లు వేసి నిరసన తెలుపుతున్న తండావాసులు

**తుంగతుర్తి, విశాలాభారతి:** మండల పరిధిలోని చౌవుల తండాకు సరైన రోడ్డు సౌకర్యం కల్పించకపోవడాన్ని నిరసిస్తూ తండావాసులు సోమవారం వరి నాట్లు వేసి నిరసన తెలిపిన తెలిపారు. . ఈ సందర్భంగా తండావాసులు మాట్లాడుతూ వర్షాకాలం వచ్చిందంటే ఉన్న రోడ్డు బురదతో చిత్తడిగా మారుతుందని దీంతో తాము చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. మండల కేంద్రానికి వెళ్లాలంటే వాహనాలు సైతం బురదలో కూరుకుపోయి ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఈ విషయాన్ని గతంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన సమస్యను పరిష్కరించలేదని తెలిపారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు స్పందించి గిరిజన తండాకు సీసీ రోడ్డు సౌకర్యము కల్పించాలని తండవాసులు కోరుతున్నారు. ఈ నిరసన కార్యక్రమంలో గిరిజనులు పాల్గొన్నారు.



# జిల్లా యువత కార్యదర్శిగా పిట్టల రజినీకాంత్

**చిగురుమామిడి, విశాల భారతి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం, బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా యువజన విభాగం కార్యదర్శిగా రేకొండ గ్రామానికి చెందిన పిట్టల రజినీకాంత్ ను జిల్లా యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మదాసు సంజీవ్ నియామకం చేశారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్, జిల్లా అధ్యక్షులు నాగుల కనుకయ్య గౌడ్ ఆదేశానుసారం పదవి భాద్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా పిట్టల రజినీకాంత్ మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నాయకత్వములో యువజన విభాగం పటిష్టత కోసం, బీసీ కులాల సమగ్రాభివృద్ధి కోసం పాటు పడుతానన్నారు. ఈ నియామకానికి సహకరించిన జిల్లా, రాష్ట్ర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్, విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ చారి, యువజన సంఘం ఉపాధ్యక్షులు బోయిని ప్రశాంత్, శీలం అజయ్, యువజన నగర కార్యదర్శి శివ తదితర బిసి సంఘం నాయకులు పాల్గొన్నారు.



# ఆకతాయిల పట్ల కఠినంగా వ్యవహరించాలి

■ కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**కొత్తగూడెం, విశాలభారతి:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ సోమవారం నాడు కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో నమోదైన పలు కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాల ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు.సామాన్య ప్రజానికానికి ఇబ్బందులు కలిగే విధంగా ప్రవర్తించే ఆకతాయిల పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ మద్యం సేవించి వాహనాలను నడిపే వాహనదారులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.బ్లూ కోల్ట్స్,పెట్రోలింగ్ వాహనాలతో నిత్యం రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం సిబ్బంది సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, టూటౌన్ సీఐ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.




# జూలై 31న ఛలో అసెంబ్లీని జయప్రదం చేయండి

**తొర్రూర్, విశాలభారతి:** డివిజన్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మనోజ్ మాట్లాడుతూ పిడిఎస్యు,పివైఎల్ తెలంగాణ రాష్ట్ర కమిటీలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ నెల 31న ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరిస్తూ బడ్జెట్ లో కేవలం 7.31 శాతం నిధులు కేటాయించి చేతులు దులుపుకొంది తక్షణమే బడ్జెట్ ప్రతులను సవరించి 30 శాతం నిధులను కేటాయించాలి, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలి, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి ఖాళీల వివరాలను అసెంబ్లీలో ప్రకటించాలి,తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలి,ప్రభుత్వ వైద్యశాలలో మౌలిక సదుపాయలు కల్పించాలి అనే డిమాండ్స్ తో చలో అసెంబ్లీని తలపెట్టడం జరిగిందని తెలిపారు అన్ని ప్రజాసంఘాల నాయకులు మేధావులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పిడిఎస్యు డివిజన్ ఉపాధ్యక్షుడు ఉడుత వేణు,సహాయ కార్యదర్శి మార్త వినిల్,కోశాధికారి పొడిశెట్టి వినయ్ నాయకులు సందీప్,సోమేష్,ప్రదీప్ పాల్గొన్నారు.

# అసెంబ్లీ ముట్టడిని జయప్రదం చేయండి

■ పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు మున్న అశోక్



**నూతనకల్, విశాలభారతి:** నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని, విద్య రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని, రాష్ట్రంలో అన్ని శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఈ నెల 31న జరగబోయే అసెంబ్లీ ముట్టడిని జయప్రదం చేయలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మున్న అశోక్ పిలుపునిచ్చారు. నూతనకల్ మండల కేంద్రం లో విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యోగ కాలిలను భర్తీ చేయకుండా విద్యారంగానికి బడ్జెట్ సమావేశలలో తగిన నిధులు కేటాయించకుండా కేవలం 7.3 శాతం నిధులు కేటాయించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. గత ప్రభుత్వ లాగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తుందని వారు దుయ్యబట్టారు. కొఠారి కమిషన్ నివేదిక ప్రకారం విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయిస్తేనే విద్యారంగం మెరుగుపడుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తికంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న పోస్టులను అదేవిధంగా వివిధ శాఖలో ఉన్న పోస్టులను భర్తీ చేయాలని వారు అన్నారు. ఈ నెల 31న జరిగే అసెంబ్లీ ముట్టడికి నిరుద్యోగులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.




# విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

■ 31న అసెంబ్లీ ముట్టడిని జయప్రదం చేయండి

**ఆత్మకుర్ (ఎస్), విశాలభారతి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో విద్యార్థులకు నిరుద్యోగులకు న్యాయం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో విద్యార్థులను యువకులను అన్యానికి గురిచేసిందని పి.డి.ఎస్.యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్ పివైఎల్ జిల్లా కోశాధికారి బండి రవి అన్నారు. ఆత్మకూరు(ఎస్)మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 7.3 శాతం మాత్రమే నిధులు కేటాయించి చేతులు దులుపుకొందని వారు అన్నారు. ఎన్నికల సమయంలో అనేక వాగ్దానాలు ఇచ్చి విద్యార్థులకు నిరుద్యోగులకు బడ్జెట్లో కనీస ప్రాధాన్యత కూడా ఇవ్వలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కపిల్ సిబాల్ నివేదిక ప్రకారం 30 శాతం నిధులు కేటాయిస్తేనే విద్యారంగానికి న్యాయం జరుగుతుందని చెప్పినప్పటికీ కనీసం ప్రాధాన్యత కూడా ఇవ్వకుండా ఏడు శాతానికి దిగజారి బడ్జెట్ ఇవ్వటం ఎంతవరకు న్యాయమని వారు అన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలో భాగంగా ఉద్యోగ క్యాలెండర్ గురించి కనీసం మాట్లాడే పరిస్థితి కూడా లేదని వారన్నారు. వెంటనే నిరుద్యోగులకు ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేసి ఖాళీగా ఉన్న అన్ని రకాల ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలని, విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని, ప్రతి గ్రామంలో సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులను అప్రమత్తం చేసి సరైన వైద్యం అందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో 31న చలో అసెంబ్లీ కార్యక్రమం పి డి ఎస్ యు, పి వై ఎల్ ఆధ్వర్యంలో నిర్వహించి తీరుతామని వారు హెచ్చరించారు. సమావేశంలో పిడిఎస్యు, పివైఎల్ నాయకులు అనంతల సందీప్, మహేష్, వరుణ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో దారిద్ర రేఖకు దిగువనున్న కుటుంబాలు

■ ఏళ్ల తరబడి నిరీక్షిస్తున్న వేలాది ప్రజలు
■ ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ళకే పరిమితమైన అప్లికేషన్లు
■ ఇకనైనా ఆహార భద్రత కార్డులకు మోక్షం కలిగేనా



**కొత్తగూడెం, విశాలభారతి:** జిల్లాలో దారిద్ర రేఖలో కొనసాగుతున్న తమ బతుకులు బాగుపడతాయని ఆశించిన కుటుంబాలకు,విముక్తి లభించే పరిస్థితి కనబడుటలేదు. దారిద్ర రేఖలో దిగువనున్న వారికి ప్రభుత్వం ఇచ్చే తెల్ల రేషన్ కార్డు కోసం నిరుపేద ప్రజల నిరీక్షణ తప్పడం లేదు ప్రభుత్వాలు రేపో మాపో అని ఊరిస్తు వస్తుంది. అర్హులైన కుటుంబాలు తెల్ల రేషన్ కార్డు లేక కష్టనష్టాలను ఎదుర్కొంటున్నారు. ఇలాంటి కుటుంబాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వేలాదిగా ఉన్నాయా అనడంలో సందేహించాల్సిన అవసరం లేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినా తర్వాత అధికారంలోకి వచ్చిన బి ఆర్ఎస్ పార్టీ సర్కార్ తన 9 నర సంవత్సరాల పాలనలో కేవలం ఉప ఎన్నికలు తెరపైకి వచ్చిన క్రమంలో తప్ప మరెప్పుడు కార్డులు జారీ చేసిన పాపాన పోలేదు ఎన్నికల సమయంలో కేవలం కొన్ని కార్డులనే ఇచ్చి చేతులు తెలుపుకోవడం తెలిసిందే అయితే గత ప్రభుత్వ హయాంలో 2021 సంవత్సరంలో అప్పటి సర్కార్ 9వేల కార్డులను మాత్రమే చివరిసారిగా పంపిణీ చేయడం జరిగింది. అయితే మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారం చేపట్టి ఆరు మాసాలు కావడంతో ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలో నూతన రేషన్ కార్డులు జారీ చేస్తామని ఓ సందర్భంలో తెలియజేయడంతో దరఖాస్తుదారులకు కొంత ఊరట ఇచ్చిందని అనుకోవాలి ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా నిరుపేద కుటుంబాలు తెల్ల రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఈ దరఖాస్తులకు విముక్తి కలిగేది ఎన్నడని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# ఎల్ఓసి అందజేత

**బాల్కొండ, విశాల భారతి:** కమ్మర్ పల్లి మండలం కోనసముందర్ గ్రామానికి చెందిన జయవంత్ ఇటీవలే యాక్సిడెంట్ కు గురై హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. చికిత్సకు పెద్ద మొత్తంలో ఖర్చు అవుతుండడంతో బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ని సంప్రదించారు. ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.2 లక్షల 50వేల ఎల్ఓసిని మంజూరు చేయించి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపదలో ఆదుకున్న ముత్యాల సునీల్ కుమార్ కి బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

■ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ లక్ష్మి విజ్ఞప్తి



**నేరేడుచర్ల, విశాలభారతి:** 30వ తేదీ నేరేడుచర్ల లో జరగనున్న మహిళా సమాఖ్య విస్తృత జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి కోరారు. సోమవారం నాడు నేరేడుచర్ల సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ నుంచి చేసిన పత్రిక ప్రకటనలో కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన ఈ పది సంవత్సరాల కాలంలో మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరిగిపోయాయని అన్నారు. ముఖ్యంగా నేరేడుచర్ల, పాలకీడు, గరిడే పల్లి మండల కేంద్రంగా మహిళా షీ టీం ఏర్పాటు చేయాలని సూర్యాపేట జిల్లా కేంద్రంలో మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల ప్రచారంలో నేటి ముఖ్యమంత్రి 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు 2500 ఇస్తామని చేసిన ప్రకటనను అమలు చేయాలని అన్నారు. దారిద్ర రేఖకు దిగువన జీవిస్తున్న మహిళలు అందరికీ పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని, నేరేడుచర్లలో ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న అందరికీ పట్టాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు కేటాయించాలని ఆమె కోరారు. సమావేశానికి మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన, జిల్లా అధ్యక్షురాలు కోటమ్మ ప్రధాన కార్యదర్శి దేవరం మల్లీశ్వరి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు, మండల సిపిఐ కార్యదర్శి యల్ల బోయిన సింహాద్రి, పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి హాజరవుతున్నారని ఆమె తెలిపారు.



# టీఆర్ఎస్‌పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్

■ రాష్ట్ర యువజన నాయకులు పెరుమాళ్ల సతీష్

**పాలకీడు, విశాలభారతి:** మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ పార్టీపై బురదజల్లేందుకే కాంగ్రెస్ పార్టీ ఇన్ని రోజులు కాలేశ్వరం మోటార్లను ఆన్ చేయకుండా గోదావరి వరదను అనవసరంగా సముద్రంలో కలిపారు. ఒక పక్క ఆ చుట్టుపక్కలోని డ్యాములకు చుక్క నీరు ఎత్తి పంపియకుండా మొత్తం వరదని సముద్రంలో కలిసేలా చేసింది. కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టుపై రాజకీయం చేస్తుంది.మొన్న కేటీఆర్ ఆ ప్రాజెక్టును సందర్శించి జూన్ రెండో తారీకు వరకు నీళ్లు ఇవ్వకపోతే 50,000 మంది రైతులతో కాలేశ్వరం పంపులను ఆన్ చేస్తానని కెటిఆర్ వార్నింగ్ ఇవ్వడంతో కాంగ్రెస్ పార్టీ పరువు పోతుందని కాలేశ్వరం మోటార్లను ఆన్ చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ కాలేశ్వరం ప్రాజెక్టుపై ఎన్నో అసత్య ప్రచారాలను చేస్తుందని వాటన్నిటినీ ఈ రాష్ట్ర రైతులు నమ్మరని ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాలేశ్వరం ప్రాజెక్టు అని ఆ విషయం కాంగ్రెస్ పార్టీకి తెలియక టిఆర్ఎస్ పార్టీపై బురదల్లే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డాడు. ఇట్టి కార్యక్రమంలో మంద నాగయ్య ,కరుణాకర్,వినోద్, సైదులు తదితరులు పాల్గొన్నారు.



# 31న అసెంబ్లీ ముట్టడిని జయప్రదం చేయండి

■ పుల్లూరి సింహాద్రి పిడియస్యూ జిల్లా అధ్యక్షుడు

**మునగాల, విశాలభారతి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో విద్యార్థులకు నిరుద్యోగులకు న్యాయం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో విద్యార్థులను, యువకులను అన్యానికి గురిచేసిందని పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి అన్నారు. మునగాల మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ విద్యారంగాన్ని మొత్తం నిర్వీర్యం చేసిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే విద్యకు 15శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి కేవలం రూ.21,292(7.31శాతం) కోట్లు కేటాయించారన్నారు. పదకొండు వర్సిటీలకు రూ.500 కోట్లు కేటాయింపులు చేసి, ఇందులో ఉస్మానియాకు రూ.100 కోట్లు, మహిళా విశ్వవిద్యాయలయం(కోఠి)కి రూ.100 కోట్లు, మిగిలిన అన్నింటికి రూ.300 కోట్లు కేటాయించడం ఎంతవరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికే బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత చదువులను అభ్యసించలేకపోతున్నారు. సమాజంలో ఆర్థిక, సామాజిక అసమానతలను ప్రోత్సహించే విధంగా బడ్జెట్లో కేటాయింపులు చేసి ప్రజలను బానిసలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే గత 6 ఏళ్లుగా రూ.8వేల కోట్లపైన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్లో ఉన్నాయని వివరించారు. ఇప్పటికీ సర్కార్ చెల్లించకుండా సమయాన్ని వృథా చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో నేటికీ మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా వేధిస్తుందని చెప్పారు. సర్కార్ ఆ దిశగా సమగ్ర చర్యలను ఆలోచించకుండా కేవలం మొక్కుబడి నిధులు కేటాయించామని అంకెల గారడి, పత్రికల్లో తాటికాయంత అక్షరాల్లో బడ్జెట్ కేటాయింపుల ప్రచారానికే పరిమితం అవుతుందన్నారు. కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు వినయ్,మహేష్, పవన్, నవీన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎం సీనియర్ నాగేశ్వరరావు మృతి

■ ఎర్రజెండా కప్పి నివాళులర్పించిన నాయకులు

**నడిగూడెం, విశాలభారతి:** మండల కేంద్రానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు, నీటి సంఘం మాజీ చైర్మన్ గుండ్లపల్లి నాగేశ్వరరావు గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై సోమవారం ఉదయం మృతి చెందటం బాధాకరమని జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. సోమవారం మృతుని నివాసంలో ఆయన పార్థివ దేహానికి కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమట్ల వెంకటేశ్వరరావు ,జిల్లా నాయకులు ఎస్కే సైదా, సత్యనారాయణ, సీతారాంరెడ్డి ,శేఖర్ రెడ్డి సుధాకర్ రెడ్డి ,లతీఫ్ బాబు సిపిఎం నాయకులతో కలిసి పార్టీ జెండా కప్పి, పూలమాల లేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి, మేదరమెట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తానునమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు ఎత్తిన జెండా దించని నాగేశ్వరరావు మృతి పార్టీకి కుటుంబానికి తీరనిలోటు అని అన్నారు. నాగేశ్వరరావు ఆశయాలు సాధించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు.



# పాస్టర్ ఫెలోషిప్ మండల కమిటీ ఎన్నిక

**నడిగూడెం, విశాలభారతి:** మండల పాస్టర్ ఫెలోషిప్ నూతన కమిటీని ఎన్నిక చేసినట్లు కోదాడ నియోజకవర్గ కోర్ కమిటీ సభ్యులు లూకా కుమార్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఏసుక్రీస్తు ఆశీర్వాద ప్రార్థన మందిరంలో నిర్వహించిన పాస్టర్ల సమావేశంలో పాస్టర్ల ఫెలోషిప్ మండలం కమిటీ నూతన అధ్యక్షుడిగా కాసాని ఏసురత్నం, వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాలసుబ్రమణ్యం, జయరాజ్, జనరల్ సెక్రెటరీగా రాజ్ కుమార్, ఉపాధ్యక్షునిగా జ్ఞానరత్నం, ట్రెజరర్ కాసాని గోపీనాథ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా జాన్ మార్క్, జాబేజు, జాన్ వెస్లీ, సుధాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నిక చేయటం జరిగినది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ క్రిస్టియన్ల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో కోదాడ కోర్ కమిటీ సభ్యులు జి ఆర్ అబ్రహం, ప్రభుదాస్, సుందర్ రావు, శ్రీనివాస్ గౌడ్, నెహెమ్యా, రాజేష్, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం "ఛలో హైదరాబాద్"



**సూర్యాపేట, విశాలభారతి** కాంట్రాక్టు ఏజన్సీలను రద్దు చేసి, కాంట్రాక్ట్ కార్మికులను, ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ జులై 31 న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాలో పాల్గొనాలని తెలంగాణ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ సూర్యాపేట జిల్లా కన్వీనర్ యం. రాంబాబు ఉద్యోగులకు, కార్మికులకు పిలుపునిచ్చారు. ధర్నా జయప్రదం చేయాలని కోరుతూ పత్రికా ప్రకటన విడుదల చేసిన సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కాంట్రాక్టు విభాగంలో పని చేస్తున్న వారందరికీ వేతనాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ననుసరించి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని అన్నారు. పి. యఫ్, ఈ. యస్. ఐ, ఇన్సూరెన్స్ కల్పించాలని, ప్రమాద బీమా రూ.10లక్షలు చెల్లించాలన్నారు. మహిళలకు 6 మాసాలు ప్రసూతి సెలవులు ఇవ్వాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తీసుక వచ్చే నిమిత్తం హైదరాబాద్ లో జులై 31న నిర్వహించే కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# ఉద్యోగం ఇప్పిస్తామని మోసం.. ఇద్దరిపై కేసు




**మంచిర్యాల, విశాల భారతి** సింగరేణిలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి రూ.5లక్షలు కాజేసిన ఇద్దరిపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు మంచిర్యాల సీఐ బన్సీలాల్ తెలిపారు. మంచిర్యాలకు చెందిన నగేశ్, కుమార్ వద్ద సోమగూడెంకు చెందిన సింగరేణి ఉద్యోగి విష్ణు ప్రసాద్ మరో వ్యక్తి హరికిషన్ ద్వారా ఉద్యోగం ఇప్పిస్తానని 2022లో రూ.5లక్షలు తీసుకొని మోసం చేసినట్లు సిఐ పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఇద్దరిపై చీటింగ్ కేసు నమోదు చేశామన్నారు. ఎవరైనా ఉద్యోగం ఇస్తామని మోసం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# "రాజా సాబ్" ఫ్యాన్ ఇండియా గ్లింప్స్ రిలీజ్

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి రూపొందిస్తున్న క్రేజీ మూవీ "రాజా సాబ్" ఫ్యాన్ ఇండియా గ్లింప్స్ ను రిలీజ్ చేశారు. ఈ గ్లింప్స్ అందరినీ థ్రిల్ చేస్తోంది. ప్రభాస్ వింటేజ్ లుక్ లో ఛార్మింగ్ గా కనిపించారు. "రాజా సాబ్" సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ లో నిర్మాత టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూఛిబొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ప్రభాస్ ఇప్పటిదాకా చేయని రొమాంటిక్ హారర్ జానర్ లో "రాజా సాబ్" సినిమాను దర్శకుడు మారుతి రూపొందిస్తున్నారు. "రాజా సాబ్" సినిమాను వచ్చే ఏడాది ఏప్రిల్ 10న తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీలో విడుదల చేయబోతున్నట్లు ఫ్యాన్ ఇండియా గ్లింప్స్ ద్వారా మేకర్స్ అనౌన్స్ చేశారు. బ్యాక్ టు బ్యాక్ బ్లాక్ బస్టర్ మూవీస్ తో సక్సెస్ కు కేరాఫ్ గా మారిన ప్రెస్టీజియస్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ "రాజా సాబ్" సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో ఎక్కడా రాజీపడకుండా గ్రాండ్ గా ప్రొడ్యూస్ చేస్తోంది. "రాజా సాబ్" సినిమా తమ సంస్థలో ఒక మెమొరబుల్ మూవీగా మిగిలిపోయేలా నిర్మిస్తోంది. "రాజా సాబ్" సినిమా షూటింగ్ 40 పర్సెంట్ పూర్తయింది. ఆగస్టు 2వ తేదీ నుంచి మరో భారీ షెడ్యూల్ ప్రారంభించబోతున్నారు. డార్లింగ్ ఫ్యాన్స్ కు ఎప్పటికీ గుర్తుండిపోయేలా ప్రభాస్ ను స్క్రీన్ మీద ప్రెజెంట్ చేయబోతున్నారు డైరెక్టర్ మారుతి.



# డబుల్ ఇస్మార్ట్ నుంచి క్యా లఫ్డా సాంగ్ రిలీజ్

డబుల్ ఇస్మార్ నుంచి మొదటి రెండు సింగిల్స్ ఆడియన్స్ ని అద్భుతంగా అలరించి వైరల్ హిట్స్ అయ్యాయి. లీడ్ పెయిర్ రామ్ పోతినేని, కావ్య థాపర్ ల థర్డ్ సింగిల్ క్యా లఫ్డా విడుదలతో ఈ మాన్‌సూన్ మరింత రొమాంటిక్ మారింది. క్యా లఫ్డా ఒక అద్భుతమైన ట్రాక్, డిఫరెంట్ అండ్ యూనిక్ కంపోజిషన్ తో ఇన్స్టంట్ ఇంపాక్ట్ చూపిస్తుంది. డైనమిక్ వోకల్స్ తో పెర్ఫార్మెన్స్ టెక్నో బీట్ లను అద్భుతంగా బ్లెండ్ చేశారు సంగీత దర్శకుడు మణి శర్మ. ఈ పాట ఇన్స్టంట్ గా లిజినర్స్ కు ఎనర్జీ ఇస్తుంది. వెరీ లైవ్లీ మూడ్ లో అలరించింది. ట్రాక్ బ్యాలెన్స్ హుక్ లైన్‌ను కలిగి ఉంది, ప్రోగ్రామింగ్ సూపర్ కూల్ ఫ్లెయిర్‌తో వుంది. పాట మొత్తం చార్మ్ ని యాడ్ చేసింది. క్యా లఫ్డా ఎంజాయ్ బుల్ మాత్రమే కాకుండా మెమరబుల్ ఎక్స్ పీరియన్స్ ని అందిస్తోంది. ధనుంజయ్ సీపాన, సింధూజ శ్రీనివాసన్ రొమాంటిక్ టచ్‌తో తమ వోకల్స్ అందించారు. శ్రీ హర్ష ఈమాని సాహిత్యం కూడా అంతే ఆకట్టుకుంది. ఈ సీజన్‌లో రొమాంటిక్ మెలోడీగా 'క్యా లఫ్డా' రామ్, కావ్యా థాపర్ మధ్య అద్భుతమైన కెమిస్ట్రీని ప్రజెంట్ చేసింది. వారి కెమిస్ట్రీ పాటకు విజువల్ ఎట్రాక్షన్ యాడ్ చేసింది. టీజర్‌కు ప్రేక్షకుల నుండి అద్భుతమైన స్పందన లభించడంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి, విడుదల తేదీ దగ్గర పడుతున్న కొద్దీ, మేకర్స్ రెగ్యులర్ అప్‌డేట్‌లు, ప్రమోషన్‌లతో దూకుడు పెంచారు. పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్ నిర్మించిన ఈ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా చిత్రంలో సంజయ్ దత్ పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు.

# ఆగస్ట్ 9న థియేటర్స్ లో "సంఘర్షణ"





మహీంద్ర పిక్చర్స్ ప్రొడక్షన్ నెంబర్ 1 మూవీ సంఘర్షణ. చిన్న వెంకటేష్ దర్శకత్వంలో వల్లూరి.శ్రీనివాస రావ్ తెలుగు, తమిళ్ భాషల్లో నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమలు పూర్తి చేసుకొని ఆగస్ట్ 9న గ్రాండ్ గా థియేటర్స్ లో విడుదల కానుంది. ఇదొక సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ అయినా ఇందులో లవ్, ఫ్యామిలీకి సంబందించిన అన్ని రకాల ఎలిమెంట్స్ ఈ చిత్రంలో ఉండబోతున్నాయి. చైతన్య పసుపులేటి, రషీద భాను మెయిన్ లీడ్ గా నటిస్తున్న ఈ సినిమాకు సుధాకర్ అండ్ కేవీ ప్రసాద్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. వన్ మీడియా ద్వారా పార్థు రెడ్డి సంఘర్షణ సినిమాను థియేట్రికల్ విడుదల చేస్తున్నారు. ఆదిత్య శ్రీ రామ్ ఈ సినిమాకు స్వరాలు సమకూరుస్తున్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే విధంగా సినిమా ఉంటుందని చిత్ర యూనిట్ సభ్యులు చెబుతున్నారు. ప్రేక్షకులకు నచ్చే సినిమాతో రావడం సంతోషంగా ఉందని నిర్మాత వల్లూరి.శ్రీనివాస్ రావ్ తెలిపారు.



# క్లైమాక్స్ లో ఒదెల 2 షూటింగ్

తమన్నా భాటియా మోస్ట్ ఎవైటెడ్ సీక్వెల్ ఒదెల-2 కోసం మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌తో కలిసి ప్రేక్షకులను ఆకర్షించడానికి సిద్ధంగా వున్నారు. 2021 బ్లాక్‌బస్టర్ హిట్ ఒదెల రైల్వే స్టేషన్ సీక్వెల్ గా వస్తున్న ఈ మూవీని విజనరీ అశోక్ అశోక్ తేజ డైరెక్టర్ చేస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్, గ్లింప్స్, షెడ్యూల్డ్ వర్కింగ్ వీడియోకి ప్రేక్షకుల నుండి అద్భుతమైన స్పందన వచ్చింది, సీక్వెల్‌పై ఎక్సయిట్మెంట్ ని పెంచింది. ప్రస్తుతం, ఈ హైబడ్జెట్ మల్టీ లింగ్వల్ మూవీ హైదరాబాద్‌లోని ఆర్‌ఎఫ్‌సిలోని ఓదెల మల్లన్న టెంపుల్ లో ఇంటెన్స్ క్లైమాక్స్ షూటింగ్‌తో జరుగుతోంది. అత్యంత కీలకమైన మ్యాసీవ్ టెంపుల్ సెట్ ని హై బడ్జెట్‌తో నిర్మించారు. తమన్నా, ఇతర నటీనటులతో పాటు 800 మంది జూనియర్ ఆర్టిస్టులు కూడా షూటింగ్‌లో పాల్గొంటున్నారు. హైదరాబాద్ బోనాలు ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని మేకర్స్ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. చీర కట్టుకుని, తమన్నా భాటియా తలపై బోనం మోస్తూ అద్భుతంగా కనిపించింది. కోఇన్సీడెంట్ గా, బోనాల సంబరాలు జరుగుతున్నప్పుడు బోనాల ఎపిసోడ్‌ను షూట్ చేస్తున్నారు. తమన్నా భాటియా అద్భుతమైన పెర్ఫార్మెన్ అందించడానికి ఇంటెన్స్ ట్రైనింగ్, రిహార్సల్స్ తీసుకున్నారు. యాక్షన్ సన్నివేశాలను పర్ఫెక్ట్ గా చేయడంలో ఆమె డెడికెషన్ ప్రేక్షకులను సీట్ ఎడ్జ్ ఎక్స్ పీరియన్స్ ని అందిస్తాయి.

# విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా దర్శక సంజీవని మహోత్సవం



తెలుగు ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసియేషన్ తమ సభ్యులకు హెల్త్ ఇన్సురెన్స్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని దర్శక సంజీవని మహోత్సవం పేరుతో ఘనంగా నిర్వహించింది. హైదరాబాద్ లో జరిగిన ఈ కార్యక్రమంలో స్టార్ హీరో విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దర్శకుల సంఘం అధ్యక్షులు వీరశంకర్, ఉపాధ్యక్షులు సాయి రాజేశ్, నిర్మాత టీజీ విశ్వప్రసాద్, రచయిత పరుచూరి గోపాలకృష్ణ, దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజతో పాటు దర్శకుల సంఘం సభ్యులు, చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ హెల్త్ కార్డులను స్వర్గీయ దర్శకరత్న దాసరి నారాయణరావు గారి పేరు మీద దాసరి హెల్త్ కార్డుగా సభ్యులకు అతిథుల చేతుల మీదుగా అందజేశారు. శ్రేయాస్ మీడియా ఆధ్వర్యంలో ఈ ఈవెంట్ జరిగింది. ఈ కార్యక్రమంలో దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్ మాట్లాడుతూ - మా డైరెక్టర్స్ అసోసియేషన్ కమిటీగా మేము ఎన్నికయ్యాక సంక్షేమ కార్యక్రమాలపై దృష్టిసారించాం. మా సంఘంలో సభ్యుడికి ఏదైనా ఇబ్బంది కలిగితే గతంలో 25 వేల రూపాయలు ఇచ్చేవారు. ఆ తర్వాత అది లక్ష రూపాయలకు పెంచారు. అయితే చాలా మంది సభ్యులు హెల్త్ ఇన్సూరెన్స్ ఇస్తే బాగుంటుందని అడిగేవారు. మేము ఈసారి ఎలక్షన్స్ లో అవసరమైన సభ్యులకు ఉచితంగా హెల్త్ ఇన్సూరెన్స్ ఇస్తాం. అది కూడా అసోసియేషన్ మూలధనం ముట్టుకోకుండా బయట నుంచి ఫండ్స్ సేకరించి అందిస్తామని హామీ ఇచ్చాం. హామీ ఇచ్చినట్లే ఓరియెంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా ఉచిత హెల్త్ కార్డ్స్ అందిస్తుండటం సంతోషంగా ఉంది. దీనంతటికీ కర్త, కర్మ, క్రియ మా సాయి రాజేశ్. సంఘంలోని 720 మంది అవసరమైన వారు ఈ హెల్త్ కార్డులకు అప్లై చేసుకున్నారు. వారి కుటుంబ సభ్యులతో కలిపి మొత్తం 1920 మందికి ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాం. ఈ రోజు మా ఈవెంట్ లో హీరో విజయ్ దేవరకొండ, నిర్మాత టీజీ విశ్వప్రసాద్, ఇతర పెద్దలంతా అతిథులుగా పాల్గొనడం ఆనందంగా ఉంది. అన్నారు. హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ - ఈ రోజు దర్శకుల సంఘం నిర్వహిస్తున్న ఈ మంచి కార్యక్రమంలో భాగమవడం సంతోషంగా ఉంది. మీరంతా డ్రీమర్స్. డ్రీమర్స్ కష్టాలు ఎలా ఉంటాయో నేను హీరోగా ఎదగకముందు చూశాను. స్థిరమైన ఆదాయం ఉండదు, భవిష్యత్ మీద భరోసా ఉండదు. కానీ మీ కలను సాకారం చేసుకోవడంలో ముందుకు సాగుతుంటారు. ఈ అసోసియేషన్ సభ్యులు నా దగ్గరకు వచ్చి కలిసినప్పుడు ఈ కమిటీలో ఒక ఎనర్జీ కనిపించింది. తమ సభ్యులకు ఏదో మంచి చేయాలనే తపన కనిపించింది. మధ్యాహ్నం భోజనం పెట్టడం అలాగే ఉచిత హెల్త్ కార్డ్స్ ఇవ్వడం మంచి ఆలోచన. ఈ ప్రయత్నంలో భాగమైన ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నా. ఈ అసోసియేషన్ కు నా సపోర్ట్ ఎప్పుడూ ఉంటుంది. అన్నారు.

# 'పరదా' నుంచి రత్నమ్మగా సంగీత



"సినిమా బండి "సినిమాతో ప్రశంసలు అందుకున్న దర్శకుడు ప్రవీణ్ కాండ్రేగుల తన రెండవ చిత్రం 'పరదా'తో మరో అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతున్నారు. లేడి ఓరియెంటెడ్ కథాంశంతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో వెరీ ట్యాలెంటెడ్ అనుపమ పరమేశ్వరన్, వెర్సటైల్ దర్శన రాజేంద్రన్, ప్రముఖ నటి సంగీత లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ ఫస్ట్ లుక్, కాన్సెప్ట్ వీడియోకి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ రత్నమ్మ గా సంగీత క్యారెక్టర్ ని పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. హోమ్లీగా కనిపించిన సంగీత ఫస్ట్ లుక్ ఆకట్టుకుంది. శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకాడ నిర్మాతలుగా ఆనంద మీడియా ఈ మూవీతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తోంది. ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, కొన్ని గ్రామాలలోని అద్భుతమైన ప్రదేశాలలో ఈ సినిమా షూటింగ్ జరుపుకుంది. గోపీ సుందర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి మృదుల్ సుజిత్ సేన్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ధర్మేంద్ర కాకరాల ఎడిటర్.

# 'శివం భజే' సెన్సార్ పూర్తి



గంగా ఎంటర్టైన్మెంట్స్ 'శివం భజే' చిత్రం 2 గంటల 6 నిమిషాల నిడివితో నేడు సెన్సార్ పూర్తి చేసుకుని యు/ఎ సర్టిఫికెట్ అందుకుంది. పాటలు, ట్రైలర్ మరియు ఇతర వాణిజ్య అంశాల వల్ల మార్కెట్ లో మంచి బజ్ రావడంతో ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 1న గ్రాండ్ రిలీజ్ కి సిద్ధం చేస్తున్నారు నిర్మాత మహేశ్వర రెడ్డి మూలి. న్యూ ఏజ్ కథ-కథనాలతో ఆద్యంతం ఆసక్తికరంగా ఉండబోయే ఈ చిత్రంలో వికాస్ బడిస నేపథ్య సంగీతం, శివేంద్ర విజువల్స్, హీరో అశ్విన్ నటన, గంగా ఎంటర్టైన్మెంట్స్ నిర్మాణ విలువలు హైలైట్ అవ్వనున్నాయి.

# సమంత ఫ్యాన్స్ కి గుడ్ న్యూస్..!



స్టార్ హీరోయిన్ సమంత ఏడాది గ్యాప్ తర్వాత మళ్లీ బిజీ అవ్వబోతుంది. మయోసైటిస్ అనారోగ్య సమస్య నుంచి పూర్తిగా కోలుకునేందుకు ఏడాది సమయం తీసుకున్న సమంత ఇకపై సమయం అసలు వృధా కానివ్వకూడదని భావిస్తుందట. అందుకే బ్యాక్ టు బ్యాక్ సినిమాలు మరియు వెబ్ సిరీస్ లు చేస్తూ బిజీగా ఉండాలని కోరుకుంటుందట ఇప్పటికే పాన్ ఇండియా మూవీ బంగారం షూటింగ్ దశలో ఉంది. మరో వైపు రెండు వెబ్ సిరీస్ లతో కూడా సమంత రెడీ అవుతుందనే వార్తలు చాలా రోజులుగా వస్తున్నాయి. ఇప్పుడు మరో రెండు ప్రాజెక్ట్ లను సమంత కమిట్ అయ్యిందనే వార్తలు వస్తున్నాయి. 'రక్త్ బ్రహ్మాండ్' షూటింగ్ లో పాల్గొంటున్న సమంత మరో వైపు కథలు వింటూనే ఉందట. బహు భాష చిత్రాలకు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ జరుగుతున్నట్లుగా సమంత సన్నిహితుల ద్వారా సమాచారం అందుతోంది. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం రాబోయే రెండేళ్లలో సమంత నటించిన సినిమాలు మరియు సిరీస్ లు బ్యాక్ టు బ్యాక్ రాబోతున్నాయి. నెట్ ఫ్లిక్స్ తో పాటు అమెజాన్ ప్రైమ్ తో ఇప్పటికే సమంత ఒప్పందాలు జరిగాయి. వాటికి సంబంధించిన షూటింగ్స్ కూడా ఇప్పటికే ప్రారంభం అయ్యాయి కానీ అధికారిక ప్రకటన మాత్రం రావడం లేదు. ప్రస్తుతం సమంత సినిమాలు, సిరీస్ లు, కమర్షియల్ యాడ్స్ షూట్స్ తో బిజీ బిజీగా ఉంది. వరుసగా సినిమాలు చేస్తున్న సమంత ఈ ఏడాది ఆరంభం నుంచి ప్రేక్షకులకు వినోదాన్ని అందించేందుకు రెడీ అవుతోంది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి ఇన్నాళ్లు అయినా కూడా సమంత కి ఏ మాత్రం క్రేజ్ తగ్గలేదు. ఫ్యామిలీ స్టార్ 2 తర్వాత పాన్ ఇండియా స్థాయిలో సమంత కి ఫ్యాన్ ఫాలోయింగ్ పెరిగింది. ఆమె సినిమాలు మరియు సిరీస్ ల కోసం అన్ని భాషల ప్రేక్షకులు మరియు ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. రాబోయే రెండు మూడు వారాల్లో సమంత నటిస్తున్న మరియు నటించబోతున్న రెండు ప్రాజెక్ట్ లకు సంబంధించిన బిగ్ అప్డేట్ రాబోతుంది. ఇది కచ్చితంగా సామ్ పాన్ ఇండియా ఫ్యాన్స్ కి అతి పెద్ద గుడ్ న్యూస్

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.